


సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం బోట్య తండాలో ఇదమ్మ తల్లి జాతర బొడ్రాయి పండుగను తండా వాసులు సోమవారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయం బద్ధంగా వస్తున్న ఈ పండుగను ప్రతి ఏడాది తండా వాసులు జరుపు కోవడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో తండా వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
-సూర్యాపేట, మే 20 (నిఘా న్యూస్):

## నన్ను గెలిపిస్తే.. పట్టభద్రుల హక్కుల కోసం మండలిలో పోరాటం

### స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి భైరవ బొట్ల శ్రీనివాసరావు



**మధిర, మే 20 (నిఘా న్యూస్):** ఇప్పుడు కావాల్సింది అధికార స్వరం కాదని ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక కావాలి అని విద్యార్థులు, యువతకు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా పోరాడేవాళ్లు కావాలన్నారు. ఖమ్మం- వరంగల్-నల్లగొండ పట్టబద్దుర్ల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి మధిర ప్రముఖ న్యాయవాది భైరవ బొట్ల శ్రీనివాసరావు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భైరవబొట్ల వివిధ చోట్ల పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల హక్కుల కోసం, నిరుద్యోగుల పక్షాన శాసన మండలిలో గొంతెత్తి సమస్యల పరిష్కారానికి ప్రశ్నిస్తానన్నారు. ఈ మూడు జిల్లాల్లో ఉన్న 4.70 లక్షల నిరుద్యోగ యువత తనను గుర్తించి నిరుద్యోగుల ప్రతినిధిగా శాసన మండలికి పంపిస్తే పట్టభద్రుల సమస్యలు చట్ట సభలో చర్చకు తీసుకు వస్తానని తద్వారా పరిస్కార మార్గం లభిస్తుందని అన్నారు. ఈనెల 27న జరగనున్న ఖమ్మం,వరంగల్, నల్లగొండ పట్టబద్దల ఉప ఎన్నికలో తన సీరియల్ నెంబర్ 44 అని రాజకీయాలకు అతితంగా తనని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్నారై గల్ఫ్ జిల్లా అధ్యక్షుడిగా ధర్మేందర్



**ముస్తాబాద్, మే 20 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన తోట ధర్మేందర్ ను టీపీసీసీ ఎన్నారై పాలసీ సెల్ డివిజన్ జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ డా.బిఎం వినోద్ కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ గాంధీభవన్ లో జరిగిన కార్యక్రమంలో వినోద్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రం తోట ధర్మేందర్ అందుకున్నారు. నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన వారికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గల్ఫ్ బాధితుల కష్టాలు కళ్లారా చూసానని వారికీ అండగా ఉండి నా వంతు బాధ్యతను తప్పకుండ కొనసాగిస్తానని ధర్మేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, టీపీసీసీ ఇంటర్నేషనల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, మహిపాల్, జంగ రాజు, సంతోష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన కౌన్సిలర్ హసన్ షా



**పహాడీషరీఫ్, మే 20 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రకుంట 1వ వార్డులో నూతనంగా అభివృద్ధి చేసిన సిసి రోడ్డు పనులను కౌన్సిలర్ హసన్ షా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 లక్షలతో అభివృద్ధి చేసిన రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. తన వార్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు సమకూర్చుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సహకారంతో తన వార్డులో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## షాహిద్ నగర్ లో.. రెవిన్యూ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి



**పహాడీషరీఫ్, మే 20 (నిఘా న్యూస్):** బాలాపూర్ గ్రామంలో ఉన్న బాలాపూర్ మండల రెవెన్యూ కార్యాలయాన్ని తరలిస్తే జల్పల్లి మున్సిపాలిటీ షాహి నగర్ కు తరలించాలని మహేశ్వరం కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ అబ్దుల్ రవూఫ్ అన్నారు. బాలాపూర్ మండలానికి సంబంధించిన రెవెన్యూ కార్యాలయాన్ని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాత బిల్డింగ్ లోకి మార్చుతున్నారు అన్నారు. దీంతో జల్పల్లి మున్సిపాలిటీ ప్రాంత ప్రజలకు దూర ప్రయాణంతో మున్సిపల్ కి వివిధ పనుల నిమిత్తం వెళ్లాలంటే ఇబ్బందులు పడతారన్నారు. షాహీన్ నగర్ లో రెవెన్యూ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# కురుమలు మాటిస్తే తప్పనివారు

### బీరప్ప కళ్యాణోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మల్లాపూర్, మే 20 (నిఘా న్యూస్):** మల్లాపూర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బీరప్ప కామరతి కళ్యాణోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమాజంలో కురుమలు నీతి నిజాయితీపరులని మాట తప్పని వారుగా కురుమలు ఉన్నారని పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వంలో కురుమలకు కెసిఆర్ ఉన్నత స్థానం కల్పించాడన్నారు. బీరప్ప దేవాలయాలు ఫంక్షన్ హాల్స్ కుల సంఘ భవనాలు ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి బిఆర్ఎస్ కురుమలకు చేసిందని తిన్నరేవు తలిసే వారిగా కురుమలు ఉంటారన్న నమ్మకం సమాజంలో ఉందన్నారు. బీరప్ప కామరతి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నందుకు కురుమ కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున బంధువులతో నిర్వహించే పండుగలో ప్రేమాభిమానాలతో పాటు విలువలు భవిష్యత్ తరాలకు అందించడంలో బీరప్ప పండుగలు దోహదపడతాయన్నారు. హైదరాబాదు కోకా పేటలో ఐదు ఏకరాల్లో అత్యాధునిక కురుమల ఆత్మీయ భవనం దొడ్డి కొమురయ్య భవనం కెసిఆర్ కట్టించాడని కురుమలు నిత్యం కెసిఆర్ తో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ హమాలీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి కాలనీ అధ్యక్షుడిగా చర్ల సుధాకర్ రెడ్డి



**ఉప్పల్, మే 20 (నిఘా న్యూస్):** సరస్వతి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చర్ల సుధాకర్ రెడ్డి ఎన్నికయ్యారు. సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యుల పదవీకాలం ముగియడంతో ఎన్నికలను నిర్వహించాలని నిర్ణయించారు. అధ్యక్షుడు పదవి కోసం ఇద్దరు పోటీ పడ్డారు. దీంతో బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడం అనివార్యమైంది. ఎన్నికల అధికారిగా కే. సురేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం ప్రస్తుత అధ్యక్షుడు చర్ల సుధాకర్ రెడ్డి, రవీందర్ ముజకరి పోటీపడ్డారు. మొత్తం 44 మంది ఓటర్లలో చర్ల సుధాకర్ రెడ్డి కి 34 ఓట్లు పోలు కాగా రవీందర్ ముజకర్ కి 10 ఓట్లు పోలయ్యాయి. 20 ఓట్ల మెజారిటీతో చర్ల సుధాకర్ రెడ్డి అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా టి.రజనీష్ రెడ్డి, కోశాధికారిగా కే.విద్యాసాగర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కే.లక్ష్మీరెడ్డి, కే.వాసుదేవ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా జి. ప్రీతంరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సి.ఆనంద్, చలపతిరావు, ఎం.మహేశ్వర్ రెడ్డి, బివి సంజీవరావు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి కే.సురేష్ రెడ్డి ప్రకటించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికై చర్ల సుధాకర్ రెడ్డి హ్యాట్రిక్ సాధించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన చర్ల సుధాకర్ రెడ్డిని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా చర్ల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ ప్రజల సమస్యలను సంబంధిత అధికారులతో పాటు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మ్యూజియం డే-2024



### డిహెచ్ఏటీ చైర్మన్ మణికొండ వేదకుమార్

**హైదరాబాద్, మే 20 (నిఘా న్యూస్):** 'మ్యూజియమ్స్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్' అనే థీమ్ తో అంతర్జాతీయ మ్యూజియం డే-2024ను డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డిహెచ్ఏటీ), సాలార్జంగ్ మ్యూజియం సహకారంతో జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల(జేబీఆర్ ఏసీ), ఇండియన్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) హైదరాబాద్లోని డిజైన్ విభాగం, తెలంగాణ స్కల్ప్ టర్స్ అండ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్(టీఎస్ ఏఏ), తెలంగాణ టూరిజం(టీఎస్ టీడీసీ) తోడ్పాటుతో ఐకామోస్, ఇండియా సౌత్ జోన్(సౌత్ జోన్, ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్, ఇండియా)ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమార్ సాంప్రదాయం, భవిష్యత్తు దృష్టి కోసం సహకారాలు అనే అంశంపై ప్రసంగించారు. ప్రొఫెసర్ దీపక్ జాన్ మాథ్యూస్ 'మ్యూజియం ఎడ్యుకేషన్ అండ్ ఇట్స్ ఫ్యూచర్' అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు ప్రొ.జీఎస్వీ సూర్యనారాయణ మూర్తి, నాగేశ్వరరావు, సీహెచ్.బాబ్జీ రావు, నితిన్ ఆర్.సిన్హా, గణేష్ కుమార్, బిందు భార్గవి, డాక్టర్ మహమ్మద్ షాహిద్, డాక్టర్ శివాజీ ఐఐటి, డాక్టర్ ప్రసాద్ ఓంకర్, ప్రొఫెసర్ జె.గాయత్రి పాల్గొన్నారు.

## నేడు ఉప్పల్ లో విద్యుత్ అంతరాయం

### ఉప్పల్ భగాయత్ ఏఈ కిరణ్ కుమార్



**ఉప్పల్, మే 20 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరవత్తుల కారణంగా ఈ నెల 21వ తేదీ మంగళవారం ఉప్పల్లోనే పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్లు విద్యుత్ శాఖ ఉప్పల్ భాగాయత్ బి. కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి విజయపురి కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి10.30 గంటల వరకు విజయపురి కాలనీ, సాయిరాం కాలనీ, సాయిబాబా కాలనీ, హెచ్ఎండి లేఅవుట్ ఆరేంజ్ రియాల్టీ, బోప్పన చెరువు గుడి లైన్, సృజనా స్కూల్ తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే 11 కె.వి ఉప్పల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రాఘవేంద్ర కాలనీ, లక్ష్మారెడ్డి నగర్ కాలనీ, సూర్య నగర్, హనుమసాయి నగర్, సబ్ రిజిస్ట్రార్ లైన్ తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు. 11 కెవి హెచ్ఎండిఏ ఫీడర్ పరిధిలో సాయంత్రం 3 గంటల నుండి 4.30 గంటల వరకు ఉప్పల్ బగాయత్ ఏరియా, కాలభైరవ టెంపుల్ లైన్, హెచ్ఎండి ప్రాంతంలో ఆ సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ కిరణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## షాపుల అద్దెలు అడ్వాన్సులు తగ్గించాలి

- మరుగుదొడ్లు నీటి వసతి కల్పించాలి
- తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి



**వనపర్తి, మే 20 (నిఘా న్యూస్):** వనపర్తి పట్టణంలో వ్యాపారాల కోసం అద్దెకు ఇస్తున్న షాపుల యజమానులు షాపుల రెంట్లు, అడ్వాన్సులు తగ్గించాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచంద్రరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతి, యువకులు బ్రతుకుతెరువు కోసం షాపులు అద్దెకు తీసుకొని జీవనం గడుపుతున్న షాపుల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు, మంచినీటి నల్లాల కలెక్షన్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. షాపుల కిరాయిలు, అడ్వాన్సులు కట్టలేక జీవనం గడపడం కష్టంగా మారిందని, కొందరికి వ్యాపారాలు నడవక ఫైనాన్స్ అప్పులు తీసుకొని షాపు ఓనర్ల కు కడుతున్నారని చెప్పారు. షాపులు అద్దెకు ఇచ్చే ఓనర్లు షాపులకు వచ్చే కస్టమర్లకు అన్ని వసతులు కల్పించాలని, షాపుల అడ్వాన్సులు, కిరాయిలు తగ్గించాలని, వసతుల కల్పన కోసం షాపు ఓనర్లకు నోటీసులు పంపించాలని ఆయన మున్సిపల్ కమిషనర్ను కోరారు.

## మన్సురాబాద్ లో బీరప్ప కళ్యాణం

### హాజరైన బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ





**ఎల్బీనగర్, మే 20 (నిఘా న్యూస్):** మన్సూరాబాద్ కురుమ సంఘం ఆధ్వర్యంలో కురుమల కుల దైవం శ్రీ శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవిల కళ్యాణ మహోత్సవం సందర్భంగా మంగళవారం బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమలు బోనాల పండుగలు హాజరు కావడం జరిగింది. బీరప్ప దేవాలయ కమిటీ అధ్యక్షుడు కర్ర శంకర్ కురుమ, నరి రామలింగం కురుమ, శ్రీనివాస్ గౌడ్ కి కురుమ కండువా కప్పి సన్మానం చేశారు. బోనాల పండుగ సందర్భంగా మన్సూరాబాద్ పురవీధులు బోనాలతో ఒగ్గు కళాకారులచే సందడి నెలకొంది. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ కనకాల శ్యామ్ కురుమ మాట్లాడుతూ హైదరాబాదులో బీరప్ప స్వామి పండగ ఇంత ఘనంగా నిర్వహిస్తున్నందుకు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండాలని ఆ బీరప్ప దేవుని వేడుకున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు ,ట్రస్ట్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణం



**గంభీరావుపేట, మే 20 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీ గుట్ట మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవం, అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు. సమర్పించారు. సాయంత్రం బోనాలు అగ్నిగుండాలు ప్రవేశం ఒగ్గ కళాకారుల ప్రదర్శనలు తీర్థ ప్రసాదం అన్నదానం చేశారు.

## ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ అధికారి



**సిరిసిల్ల, మే 20 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలోని సమ్మికృత జిల్లా సముదాయం కలెక్టరేట్ కార్యాలయంలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. పంచాయ తీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న జోగినపల్లి భాస్కరరావు ఏడు వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఎసిబి అధికారులు పట్టుబడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ వెంకటేష్ సుమారుగా నాలుగున్నర లక్షలతో నిర్మించిన స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ బిల్లు కోసం నాలుగు నెలలుగా తిప్పుతూ, చీఫ్ ప్లానింగ్ అధికారికి పంపించడం కోసం ఎనిమిది వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. దీనితో వెంకటేష్ ఏసీబీ ని ఆశ్రయించినట్లు ఏసీబీ డిఎస్పి వివి రమణమూర్తి తెలిపారు. అనంతరం ఏసీబీ అధికారులు పథకం ప్రకారం వల వేయడంతో ఏడు వేల రూపాయలు నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా భాస్కర్ రావును పట్టుకున్నారు. భాస్కర్ రావును అరెస్టు చేసి కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. అవినీతి అధికారులతో పీడించబడుతున్న బాధితులు ఏసీబీ డిఎస్పి 9154388954,సర్కిల్ ఇన్స్పెక్టర్లు 9154388955, 9154388596, నెంబర్లను సంప్రదించాలని ఈ సందర్భంగా డిఎస్పి రమణమూర్తి సూచించారు.

## జర్నలిస్టును బెదిరించిన వ్యక్తిపై...

### హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలి

### నిర్మల్ టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు



**నిర్మల్, మే 20 (నిఘా న్యూస్):** సారంగాపూర్ మండలానికి చెందిన జర్నలిస్ట్ లక్ష్మీనారాయనను బెదిరించిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరి రవీందర్, వెంకగారి భూమయ్య అన్నారు. సోమవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాస్తున్న జర్నలిస్టుపై కొందరు అక్రమార్కులు దాడులు, బెదిరింపులకు గురి చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే జిల్లా వ్యాప్తంగా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. వాస్తవాలను రాస్తూ ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న అధికారులు సరిగా స్పందించక పోవడం పట్ల, జర్నలిస్టుపై దాడులు జరుగుతున్నాయని, అధికారులు కూడా ఫిర్యాదులను స్వీకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వార్తలు రాసిన రిపోర్టర్ ల పై దాడులు, బెదిరింపులకు గురిచేసిన వారిపై హత్యా నేరం కింద కేసు నమోదు చేసి న్యాయం చేయాలని అన్నారు. నిజాయితీగా వార్తలు వ్రాస్తుంటే అవి చూసి తట్టుకోలేక ఇటువంటి బెదిరింపులు చెయ్యడం సరైన పద్ధతి కాదని అన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏఓ





**లోకేశ్వరం, మే 20 (నిఘా న్యూస్):** కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి గణేష్ పేర్కొన్నారు. సోమవారం లోకేశ్వరంలోని రాజురా గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. వర్షంలో ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం తరలించేందుకు అవసరమైన లారీలను పంపిస్తామని పేర్కొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్ బందోబస్తు




**అనకాపల్లి, మే 20 (నిఘా న్యూస్):** జూన్ 4న జరగనున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ కేవీ.మురళీకృష్ణ తెలిపారు. కార్యాలయంలో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు గ్రామాల్లో పోలీస్ పికెట్ పెట్రోలింగ్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## మీ సేవలో.. సులువైన మార్గాలకు శ్రీకారం

### మీ సేవ కమిషనర్ రవి కిరణ్



**శామీర్ పేట, మే 20 (నిఘా న్యూస్):** మీ సేవల ద్వారా జారీ చేసే ధ్రువపత్రాలను సులభతరంగా జారీ చేయడానికి అవసరమైన మార్పులు చేయడం జరుగుతుందని మీ సేవ కమిషనర్ రవి కిరణ్ అన్నారు. సోమవారం వి సీ మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మీ సేవ కమిషనర్ రవి కిరణ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ ఛాంబర్ విజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రతి మండల పరిధిలోమీ సేవ ద్వారా జారీ చేసే వివిధ ధ్రువపత్రాలు జారీ చేసే ప్రక్రియలో ఏర్పడుతున్న ఇబ్బందుల విషయంలో కొన్ని సమస్యలను మండల తహసీల్దార్ లు కమిషనర్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. మీ సేవ ద్వారా జారీ చేసే ధ్రువపత్రాలు సులభతరంగా జారీ చేయడానికి మార్పులు,చేర్పులు చేయడం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ హరిప్రియ,మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్

### ప్రధానోపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలి

### బిసిటీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్



**ముస్తాబాద్, మే 20 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానో పాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముస్తాబాద్ మండలానికి చెందిన ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు సిరిసిల్లలో మాట్లాడుతూ 10 వేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని 2010 ముందునియామకమైన ఎస్జీటీలకు టెట్ నుండి మినహాయింపు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.బదిలీలు పదోన్నతుల షెడ్యూలు విడుదల చేయాలని పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ,జిల్లా అధ్యక్షుడు రామ్ గోపాల్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కృష్ణహరి,వెంకన్న, మహేష్,రాజు,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



**ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అంబర్ పేట కాంగ్రెస్ నాయకులు సోమవారం పలుసేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ లో కాంగ్రెస్ నేతలు రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. హాస్పిటల్ లోని రెండు, మూడు, చిన్న పిల్లల వార్డులలో రోగులకు వారు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కే.శంకర్, ఆర్ఎంఓడాక్టర్ జయలక్ష్మి, సిఎస్ ఆర్ ఎమ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి,అజయ్ కుమార్, జిబి శ్యామ్ రావు, కట్టెల సుభాష్, ధనార్జన రెడ్డి, రామ్మోహన్ రావు, సిహెచ్ మురళి, మహేష్ యాదవ్, నరేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఎన్. గిరి, శరత్, మధు, హరినాథ్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.**

*-నల్లకుంట, మే 20 (నిఘా న్యూస్):*

# నేడు కామ్రేడ్ మందడపు మూడవ వర్ధంతి

### సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు



**మధిర, మే 20 (నిఘా న్యూస్):** ఈ నెల 21న అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు మూడవ వర్ధంతిని జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు చదువుకునే రోజుల్లో విద్యార్థి నాయకుడిగా ఉద్యమాల ద్వారా రాజకీయ చైతన్యం పొంది సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా, ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులుగా, తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మధిర మండల పరిధి మల్లారం ఎంపీటీసీగా కొనసాగుతున్న కామ్రేడ్ నాగేశ్వరరావు 2021 మే 21న కరోనాతో మృతి చెందారన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం 40 సంవత్సరాల పాటు ఎర్రజెండాయే శ్వాసగా ఆశగా జీవించాడని,తన తండ్రి రామయ్య పోరాట వారసత్వాన్ని కొనసాగించాడని అన్నారు.ఖమ్మం జిల్లా ప్రాంతంలో బలమైన ప్రజాఉద్యమాలు నిర్మించాడని,కార్మిక కర్షక, సమస్యలపై అలుపెరుగని పోరాటం నిర్వహించా డన్నారు. రాష్ట్ర, దేశవ్యాప్తంగా జరిగిన అనేక ప్రజా ఉద్యమ కార్యక్రమాల్లో తన వంతు పాత్ర పోషించాడని అన్నారు.ఈ నెల 21న మండల పరిధి మల్లవరం గ్రామంలో సాయంత్రం 5 గంటలకు జరిగే అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు మూడో వర్ధంతి సభకి సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసన సభ్యులు కూనమనేని సాంబశివరావు,సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జిమ్ముల జితేందర్ రెడ్డి హాజరవుతున్నారని కార్మికులు,కర్షకులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు, పార్టీ శ్రేణులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# టీఎస్' స్థానంలో టీజీగా ఉత్తర్వులు

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



**శామీర్ పేట కలెక్టరేట్, మే 20 (నిఘా న్యూస్):** టిఎస్ స్థానంలో టిజీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రివేషన్స్ సూచించే 'టీఎస్' స్థానంలో 'టీజీ'ని వినియోగించేం దుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయని,జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల(అటానమస్) సంస్థలు,కార్పొరేషన్లు, వెబ్సైట్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్ ను టీఎస్ బదులుగా టీజీని వాడాలని కలెక్టర్ కోరారు. లెటర్ హెడ్స్, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటి పై టీఎస్ స్థానంలో టీజీ గా మార్చాలని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు ద్వారా నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టీఎస్ కు బదులుగా టీజీని రాయాలని అయన సూచించారు.

### 32 వేల సంకీర్తనలతో..

# భక్తి మార్గాన్ని చూపించిన అన్నమయ్య



### ఈ నెల 23న అన్నమాచార్యుల జయంతి వేడుకలు

**కర్నూలు, మే 20 (నిఘా న్యూస్):** తొలి తెలుగు వాగ్గేయకారుడు, పద కవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల 616వ జయంతి వేడుకలు ఈనెల వైశాఖ పూర్ణిమ, గురువారం, 23న కర్నూలు శివారులోని గోదాగోకులం నందు అత్యంత భక్తిశ్రద్ధలతో తిరుమల తిరుపతి దేవస్థానములు అన్నమాచార్య ప్రాజెక్టు కర్నూలు జిల్లా కళాకారులచే బృందగానం అన్నమాచార్య జీవిత చరిత్ర హరికథా, నృత్య నీరాజనం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32వేల సంకీర్తనలతో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీనివాసుని సేవించి, తాను తరించడమే కాకుండా, నాటి నుండి నేటి సమాజం వరకు ఎందరికో భక్తి మార్గాన్ని చూపిన అన్నమయ్యను సేవించుకోవడం అదృష్టంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదా పరివారం సభ్యులు పాలాది సుబ్రహ్మణ్యం, పెరుమళ్ళ బాల సుధాకర్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం వేముల జనార్ధన్, ఇటిక్యాల పుల్లయ్య, చిత్రాల వీరయ్య, భీమిశెట్టి ప్రకాశ్, తలుపుల శ్రీనాథ్ వేముల రవిప్రకాష్, అర్చకులు కిరణ్ భట్టర్,శేషాచార్యులు, లక్ష్మీనారాయణ చార్యులు మహేషా చార్యులు, లింగం వెంకట కృష్ణయ్య డి.వి.రాము ఇల్లూరి రామయ్య కస్తూరి శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుడు.. మారేడు చిన్న లేని లోటు తీరనిది



### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్, మే 20 (నిఘా న్యూస్):** సిపిఐ మండల పార్టీకి ప్రజానాట్య మండలి సమూహానికి కళాకారుడు మారేడు చిన్న లేని లోటు తీరనిదని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. సోమవారం మారేడు చిన్న మూడవ వర్ధంతి సందర్భంగా ప్రజానాట్యమండలి సమితి దిగోజు వేణుగోపాల చారి ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి కాలనీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మారేడు కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్టు మండల కళాకారుడు మారేడు చిన్న కరోనాతో గత మూడు యేండ్ల క్రితం చనిపోయారనీ ఆయన లేని లోటు మండల సిపిఐ పార్టీకి ప్రజానాట్య మండలి సమూహానికి తీరని లోటుగా ఉందని ఆవేదన చెందారు. సిపిఐ పార్టీ ఎల్లపుడు మారేడు కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ పార్టీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహ దాసరి ప్రసాద్ పొన్నాల యాదగిరి, నారాయణ, పుల్లయ్య, నవనీత దేవమ్మ, నిరంజన్ రాముడు గణేష్,రాములు మధు, వినోద్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాజారం గ్రామంలో ఖాళీ బిందెలతో నిరసన



**పాలేరు, మే 20 (నిఘా న్యూస్):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం, తిరుమలాయ పాలెం మండలం రాజారం గ్రామంలో గత రెండు నెలలుగా మూడు బోరు మోటార్లు పూర్తిగా చెడిపోయాయి. దీంతో ఆ గ్రామ ప్రజలకు త్రాగునీరు లేక నీటికోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు రోజుల క్రితం ఊర్లో పెద్దలు తమ స్వంత డబ్బులతో రెండు మోటార్లు ఏర్పాటు చేసుకున్నారు. కానీ పైన వున్న కాలనీ వారికి నీళ్లు అందగా రెండు మోటార్లు చెడి పోయాయి. అక్కడ దాదాపుగా 100 కుటుంబాలు నివాసం వుంటున్నాయి. వారు నీళ్ళు లేక నానా ఇబ్బందులు పడుతూ ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. సగం గ్రామానికి అయితే కొందరి గ్రామ పెద్దల సహాయంతో త్రాగునీరు అందుతున్నాయి. కానీ మిగతా 100 కుటుంబాలకు నీరు లేక నీటి సమస్యలు ఎదుర్కొన్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వం వెంటనే స్పందించి సామ బజార్లో కొత్త మోటారు ఏర్పాటు చేయించి రాజారం గ్రామ నీటి సమస్య నుండి రక్షించాలని స్థానికులు డిమాండ్ చేశారు.



**నారాయణపేట జిల్లా మాగనూర్ పోలీసు స్టేషన్ పరిధిలో వడవాత్ గ్రామ శివారులోనీ వెంకటరామ్ రెడ్డి ఇంటిలో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకొని పేటక ఆడుతుండగా పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్, మాగనూరు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 8 మంది వ్యక్తుల నుండి 13,100 నగదు,7 సెల్ ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం 8 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మాగనూరు ఏఎస్ఐ మన్నన్ తెలిపారు.**

*-నారాయణపేట, మే 20 (నిఘా న్యూస్):*

## ఆరోగ్య కేంద్రం ముందు మురికి నీటి తిష్ట

### నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు



**గంభీరావుపేట, మే 20 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ముందు మురుగునీరు తిష్ట వేసింది. డ్రైనేజీ కాలువలు సరిగా నిర్మించక పోవడంతో రోజుల తరబడి నిల్వ ఉంటు రోగులకు వాహనదారులు ఇబ్బందులు పెడుతోంది.నెలలు గడుస్తున్నా అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు వాపోతున్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రతినిత్యం వృద్ధులు మహిళలు చిన్నారులు వస్తూ పోతూ ఉంటారు. మురుగునీరు తిష్ట వేయడంతో మురుగు నీటిలో నుంచే వెళ్లడం జరుగుతుందని ఇప్పటికైనా మురుగు నీటిపై దృష్టి సారించి రోడ్డుపైకి రాకుండా డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా నందమూరి జన్మదిన వేడుకలు



**కోదాడ, మే 20 (నిఘా న్యూస్):** కోదాడ నియోజకవర్గం లో రంగా థియేటర్ ఆవరణంలో నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు కేక్ కట్ చేసి వారు మాట్లాడుతూ మా అభిమాన నటుడు నందమూరి తారక రామారావు 41వ జన్మదిన వేడుకలు జరుపుకోవటం మా అభిమానులకు సంతోషంగా ఉందన్న కోదాడ నియోజకవర్గ నందమూరి తారక రామారావు అభిమానులు. అదేవిధంగా ప్రతి సంవత్సరం మా అభిమాన నటుడు జన్మదిన వేడుకలు జరుపుకుంటూ శనగల రాధాకృష్ణ అనాధాశ్రయంలో అన్నదాన కార్యక్రమాలు చేస్తూ అదేవిధంగా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి సత్తి రాజు కోదాడ మండల అధ్యక్షులు, బండ్ల దాస్ ఉపాధ్యక్షులు ప్రవీణ్ కోదాడ మండల కార్యదర్శి కొత్తపల్లి ఉపేందర్ సోమపంగు గోపి అనంతగిరి మండల అధ్యక్షులు భూక్య సంతోష్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి సాయి, కార్యదర్శి పవన్ మునగాల మండల అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బెటర్ లైఫ్ ఆధ్వర్యంలో..

### మాతృ దినోత్సవ వేడుకలు



**నాగోల్, మే 20 (నిఘా న్యూస్):** బెటర్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగోల్ ఇషా కన్వెన్షన్ హాల్లో మాతృ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాల్గొన్న దివ్యంగా మాతృమూర్తులకు ట్రస్ట్ తరఫున చీరలు,నిత్యావసర సరుకులు అందజేసి సన్మానించారు. అతిథులుగా డాక్టర్ అభినవ్, సంధ్యారాణి, దివాకర్ విచ్చేసి దివ్యాంగ తల్లులతో మాట్లాడి, ట్రస్ట్ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దీపక్, ఉపేందర్, సురేష్, రమేష్, శశి కుమార్ లకు ట్రస్ట్ సభ్యులు బండి బాలరాజ్, శ్రీవల్లి సువర్ణ ధన్యవాదాలు తెలియజేశారు.

## కాంగ్రెస్ ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులుగా సారంగపాణి



**వరంగల్, మే 20 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు చెందిన గుడిబోయిన సారం గపాణి గంగ పుత్రను తెలంగాణ కాంగ్రెస్ ఫిషర్ మెన్ మత్స్య విభాగము వరంగల్ జిల్లా ఛైర్మన్ గా నియమిస్తూ తెలంగాణ ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ఛైర్మన్ మెట్టు సాయి గంగపుత్ర నియామక పత్రాన్ని అందచేశారు. హైదరాబాద్ లో తెలంగాణ ఫిషర్ మెన్ కాంగ్రెస్ కార్యాలయములో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఫిషర్ మెన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా ఛైర్మెన్ గుడిబోయిన సారంగపాణి గంగపుత్ర మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్రకు, తెలంగాణ ఫిషర్ మెన్ కాంగ్రెస్ ఛైర్మన్ మెట్టు సాయి గంగపుత్రకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక వర్ధన్నపేట శాసన సభ్యుడు నాగరాజు సహకారంతో మత్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మత్యకార సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే సాయం



**పెబ్బేరు, మే 20 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన దేవర్ల మశన్న (92) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి విషయం తెలియజేయగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి మృతుడి కుటుంబానికి, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి అందజేశారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్, పిట్ట నాగేంద్రం, ఆటో బాలస్వామి, పిట్ట రాముడు, దేవర్ల నాగేంద్రం, దేవర్ల బుచ్చన్న, గోవిందు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని శవం లభ్యం



**పెబ్బేరు, మే 20 (నిఘా న్యూస్):** గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పెబ్బేరు మున్సిపాలిటీలోని పీజేపీ కాలువలో శవం ఉందని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై హరిప్రసాద్ రెడ్డి చేరుకొని పరిశీలించారు. అతను భిక్షం ఎత్తుకునే వ్యక్తిలా ఉన్నాడని ఎవరైనా అతనిని చూసి గుర్తు పట్టినట్లు అయితే 8712670624 నెంబర్ కు ఫోన్ చేయాలని ఎస్ఐ పేర్కొన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

# పత్తిపాకలో శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు



ధర్మపురి, మే 20 (నిఘా న్యూస్): ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈనెల 22వ తేదీ స్వామివారి కళ్యాణం, 23వ తేదీ రథోత్సవం జరుగు కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను రావాల్సిందిగా ఆలయ కమిటీ వారు ఆహ్వానించారు. పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బద్దం రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నీలం నర్సయ్య, బద్దం మోహన్ రెడ్డి, నాయకంపల్లి తండా మాజీ ఉప సర్పంచ్ రవి, పూసాల మల్లేశం, ఏదుల్ల అంజయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

# బొమ్మారెడ్డిపల్లిలో గుడుంబా స్వాధీనం



**ధర్మపురి, మే 20 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మారెడ్డిపల్లిలో అక్రమంగా గుడుంబా తయారుచేసి అమ్ముతు న్నారనే పక్క సమాచారం మేరకు రామగుండం టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ తన సిబ్బందితో తనిఖీ చేయగా అక్కడ సుమారు 15 లీటర్లు గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా అమ్ముతున్న వ్యక్తి అజ్మీరా రాజేశం అని పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గుడుంబాను, నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం ధర్మారం పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. నిందితుడు రాజేశంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి.సత్యనారాయణ తెలిపారు.

# మండల కార్యాలయాన్ని తరలించ వద్దు

## బీజేపీ నాయకులు కోలన్ శంకర్ రెడ్డి హెచ్చరిక



**బాలాపూర్, మే 20 (నిఘా న్యూస్):** బాలాపూర్ మండలం ఎమ్మార్వో కార్యాలయాన్ని బాలాపూర్ కేంద్రం నుండి బడంగ్ పేట్ తరలించడం తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. ఇప్పటికే పోలీస్ స్టేషన్ మల్లాపూర్ కు, ఆరోగ్య కేంద్రం మీర్పేట్ కు తరలించారని, ఇప్పుడు ఎమ్మార్వో కార్యాలయాన్ని తరలిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మార్వో ఆఫీసు బాలాపూర్ లోనే కొనసాగించకపోతే ప్రజలు తిరగబడుతారని, దానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి భాధ్యత వహించాలని అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక మండల కేంద్రానికి మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు తెస్తారనుకుంటే, గ్రామాభివృద్ధి ని కాలరాచివేసే కుట్ర జరుగుతుందని అన్నారు. ఎమ్మార్వో కార్యాలయం బాలాపూర్ లోనే కొనసాగుతుందని ప్రజా ప్రతినిధులు హామీ ఇవ్వాలని లేదంటే వారు కూడా కుట్రలో భాగస్వాములు అని ప్రజలు అనుకుంటారని అన్నారు.

# ఓకే జిల్లా నుండి.. ముగ్గురు మంత్రులున్నా అక్రమార్కులపై చర్యలు శూన్యం

- సార్లు జర స్పీడ్ అయినా తగ్గించమనండి.! లేదా స్పీడ్ బేకర్లయునా వేయించండి
- ఎలాగో అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయలేరు
- కనీసం స్పీడ్ నైనా కంట్రోల్ చేయమని చెప్పండి

**పాలేరు, మే 20 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి ఉమ్మడి ఖమ్మం జిల్లాకి కాంగ్రెస్ ప్రభుత్వం ముగ్గురు మంత్రులను నియమించింది. దీంతో ఖమ్మం జిల్లా ప్రజలు ఖమ్మం జిల్లా అభివృద్ధి చెందుతుందని సంతోషపడ్డారు. కానీ అభివృద్ధి సంగతి దేవుడెరుగు గానీ ఇసుకసురుల అక్రమాలకు అడ్డుకట్ట వేయలేక పోతున్నారెంటని ప్రజల్లో మెదులుతున్న ప్రశ్న. రాజకీయ నాయకుల అండదండలతోనా, లేకఅధికారుల అండదండలతో అక్రమ ఇసుక రవణాను సంబంధిత అధికారులు కట్టడి చేయలేక పోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కొత్తగా కొలువు తీరిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ అధికారులకు ఆదేశించింది. కానీ తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం, కాకరవాయి పరిధిలోగల పాలేరు వాగు నుంచి అక్రమార్కులు అక్రమ ఇసుక రవాణా చేస్తున్నప్పటికీ, రెవిన్యూ అధికారులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో పూర్తిస్థాయిలో విఫలమవుతున్నారనే విమర్శలకు తావిస్తోంది. ఓవైపు ఎలక్షన్ కోడ్ నిబంధనలను తుంగలో తొక్కుతూనే రేయింబవళ్లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. అందుకు ప్రధాన కారణం రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లకు తూతూ మంత్రంగా చలాన వేసి వదిలేయడం. రెవిన్యూ, పోలీస్, మైనింగ్ శాఖలు చట్టంలోని లొసుగులకే ప్రాధాన్యత ఇస్తూ, అక్రమ ఇసుక మాఫియాకు తెర వెనుక నుండి ప్రాధాన్యత ఇస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, అయినా చర్యలు తీసుకోకుండా కలెక్టర్ తో సహా సంబంధిత అధికారులు మౌనం



వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. గ్రామపంచాయతీ ముందు గ్రామ సహాయ కార్యదర్శిలను ఏర్పాటు చేస్తే భూగర్భ జలాలు పెరుగుతాయా అక్రమ రవాణా ఆగిపోతుందా. గాయం ఒకచోట ఉంటే వైద్య మరొక చోట చేస్తే సమస్య పరిష్కారం అవుతుందా. కేవలం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కాదని, వారి సహకారంతోనే అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని బహిరంగగానే ప్రజలు చెప్పుకుంటున్నారు. ఎలాగో అక్రమ ఇసుక రవాణా చేసే అక్రమార్కులను రెవెన్యూ ,మైనింగ్ సంబంధిత అధికారులు ఎవరు కట్టడి చేయలేక పోతున్నారు. కాబట్టి కనీసం వారు నడిపే ఆ ట్రాక్టర్ స్పీడునైనా తగ్గించి నెమ్మదిగా వెళ్ళమని చెప్పండని, మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. గుట్టు చప్పుడు కాకుండా గమ్యం చేరాలనే లక్ష్యంతో అధిక వేగంతో ట్రాక్టర్లను తోలుకుంటూ వస్తున్నారని, ఆ సమయంలో చిన్న పిల్లలు, వృద్దులు, తో పాటు మూగజీవాలు రోడ్లపై తిరుగుతుంటాయని అటు ఇటు అయితే ప్రాణాలు క్షణంలో గాల్లో కలిసి పోతాయని అందుకనే కనీసం వారిని స్పీడ్ అయిన తగ్గించమనండి, లేదా స్పీడ్ బ్రేకర్లయినా ఎంచమనండి, అని ఆయా పరిధిలోని గ్రామ ప్రజలు కోరారు.

# సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత

## ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రజిని రెడ్డి

**హైదరాబాద్, మే 20 (నిఘా న్యూస్):** కష్టతర కాన్పులకు సైతం సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రజిని రెడ్డి వెల్లడించారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, సుఖప్రసవాలు చేసి తల్లికి నవజాత శిశువుకు ఆరోగ్యంగా ఇంటికి పంపించడమే తమ లక్ష్యం అని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడ్రన్ గవర్నమెంట్ మెటర్నటి హాస్పిటల్ పెట్ల బుర్జు లోని ఆసుపత్రికి వివిధ జిల్లాల నుంచి అధిక రక్తహీనతతో వచ్చిన గర్భిణీ స్త్రీలకు, అధిక రక్తపోటుతో, మాయ సమస్యతో, గుండె సంబంధిత అనారోగ్య గర్భిణీ స్త్రీలు, థైరాయిడ్, మధుమేహ వ్యాధితో, తదితర అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన గర్భిణీ స్త్రీలకు అనుభవజ్ఞులైన ప్రసూతి వైద్య నిపుణులు ఉన్నతమైన వైద్య సేవలు అందించి, సుఖప్రసవాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో సుఖ ప్రసవాలకు అవసరమగు టిఫా స్కానింగ్, అల్ట్రా సౌండ్, లెప్రో స్కోపిక్, ఎక్స్ రే తదితర ఆధునికమైన వైద్య యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అనారోగ్య సమస్యలతో పుట్టిన నవజాత శిశువులకు సైతం ఉన్నతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ నిర్మల మాట్లాడుతూ ప్రతి నెలలో సుమారు 11 వందల నుంచి, 12 వందల వరకు ఆసుపత్రిలో సుఖ



ప్రసవాలు జరుగు తున్నాయని వివరించారు. అందులో సుమారు 70 శాతం వరకు సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ఆసుపత్రిలో ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రతిరోజు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం జరుగుతుందని వివరించారు. డాక్టర్లు సూచించిన ఆరోగ్య నియమావళిని గర్భిణీ స్త్రీలు పాటించి, ఆరోగ్యంగా ఉంటూ ఆరోగ్యవంతమైన శిశువులను గర్భిణీ స్త్రీలు జన్మనిస్తారని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల గెలుపు ఖాయం: ఏనుగు



**వలిగొండ, మే 20 (నిఘా న్యూస్):** భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా వలిగొండ మండల కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను ఇంటింటికి తిరుగుతూ మొదటి ప్రాధాన్యత ఓటును బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భువనగిరి అసెంబ్లీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇన్చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ జిల్లా సెక్రెటరీ కొప్పుల యాదిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అడ్వకేట్ దంతూరి సత్తయ్యగౌడ్ మారోజు అనిల్ కుమార్, లోడే లింగస్వామి గంగదారి దయాకర్ మందుల నాగరాజు పిట్టల రాజు బుంగమట్ల మహేష్, దంతూరి అరుణ్, అవనగంటి శివ కుమార్, బర్ల మల్లేశం తదితరులు హాజరైనారు.

# మద్యం మత్తులో ఐఏఎస్ అధికారి హల్ చల్

- నిర్లక్ష్యంగా కారు నడిపి బైక్ ను
- ఢీకొట్టడంతో ఓ టీచర్ కు గాయాలు
- కారులో మద్యం సీసాలు..!





**నల్లకుంట, మే 20 (నిఘా న్యూస్):** మద్యం మత్తులో కారు నడిపి రవాణా, రహదారుల మంత్రిత్వశాఖకు చెందిన ఓ ఐఏఎస్ అధికారి వీరంగం సృష్టించిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. సదరు అధికారి మద్యం మత్తులో నిర్లక్ష్యంగా కారు నడిపి మోటర్ సైకిల్ పై వెళ్తున్న ఓ ప్రైవేటు టీచర్ ను ఢీకొనడంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాగ్ అంబర్ పేట్ దుర్గాబాయి దేశ్ ముఖ్ కాలనీకి చెందిన ఎడవల్లి శ్రీనివాస్ సీతా రమేష్ (46) వృత్తిరీత్యా ప్రైవేటు టీచర్. ఈనెల 18వ తేదీ రాత్రి 10.45 గంటల ప్రాంతంలో రమేష్ తన మోటార్ సైకిల్ పై పద్మ కాలనీకి వెళు తున్నాడు. మార్గమధ్యలో అడిక్ మెట్ లక్కీ కేఫ్ చౌరస్తా సమీపంలో వేగంగా వచ్చిన టీఎస్ 09 ఎఫ్ జె 0574 కారు రమేష్ నడుపుతున్న మోటార్ సైకిల్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కింద పడిన రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రవాణా, రహదారుల మంత్రిత్వశాఖకు చెందిన ఓ ఐఏఎస్ అధికారి మద్యం మత్తులో కారు నడిపి ప్రమాదానికి కారణమైనట్లు తెలిసింది. ఈ సందర్భంగా మద్యం మత్తులో నిర్లక్ష్యంగా కారు నడిపిన సదరు అధికారిని అక్కడివారు నిలదీయడంతో వారి పట్ల ఆయన దురుసుగా ప్రవర్తించి అక్కడి నుండి కారులో వేగంగా వెళ్ళిపోయినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా కారులో మద్యం బాటిళ్లు ఉండడంతో అతను మద్యం సేవించినట్లు స్థానికులు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. మరుసటి రోజు 19వ తేదీ బాధితుడు రమేష్ ఫిర్యాదు మేరకు నల్లకుంట పోలీసులు వ్యక్తిపై ఐపిసి 337,279,184 ఇన్ ది యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై వివరాల కోసం నల్లకుంట పోలీసులను సంప్రదించగా వారు స్పందించలేదు. కేసును ఎస్ఐ రమాదేవి దర్యాప్తు చేస్తున్నారు.

# హ్యూమన్ రైట్స్ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి



**భువనగిరి, మే 20 (నిఘా న్యూస్):** భువనగిరి జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా (హెచ్ఆర్సిఐ) ద్వితీయ వార్షికోత్స వాన్ని జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా హెచ్ఆర్సిఐ మీడియా కార్యదర్శి గన్నెబొయిన నర్సింహ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులు కర్తవ్యాలపై అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశానికి సేవలు అందించడంలో తనదైన ముద్రను వేసుకుందని పేర్కొన్నారు. ఈనెల 25న హెచ్ఆర్సిఐ వార్షికోత్సవం విశాఖపట్నం సింహాచలం ఎస్ ఎన్ ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెచ్ఆర్సిఐ జాతీయ అధ్యక్షులు చెన్నుపాటి శ్రీకాంత్ జాతీయ ప్రధాన కార్యదర్శి నందం నరసింహారావు హాజరవుతున్నారని అన్నారు. ఈ వార్షికోత్సవంలో హెచ్ఆర్సిఐ ద్వారా బాధితులకు అండగా నిలిచిన వారికి సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హెచ్ఆర్సీఐ ఆయా రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటారని సంస్థ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై ఈ ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అనాథలకు అండగా నిలిచిన మంత్రి కోమటిరెడ్డి

## తక్షణ సాయంగా 1.5 లక్షలు అందజేత

**మోత్కూరు, మే 20 (నిఘా న్యూస్):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన దేవర శ్రీశైలం కుటుంబానికి తాను అండగా ఉంటానని, శ్రీశైలం పిల్లలు ఎంతవరకు చదివితే తానే పూర్తిగా చదివిస్తానని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. నిరుపేద ఐన శ్రీశైలం ఇటీవల మృతి చెందగా దిక్కు తోచని స్థితిలో ఉన్న అతని భార్య మమత పిల్లలతో కలిసి మంత్రి వెంకట్ రెడ్డి సహాయం కోసం సోమవారం హైదరాబాద్ లోని మంత్రి నివాసానికి వెళ్లింది. అప్పటికే అక్కడ ఉన్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వాళ్లని మంత్రి వద్దకు తీసుకెళ్లగా కుటుంబ పరిస్థితిని వివరించింది. దీంతో చలించి పోయిన మంత్రి వెంకట్ రెడ్డి మమతను అక్కున చేర్చుకుని అధైర్య పడవద్దని, కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. ముగ్గురు పిల్లలు సనిక్షిత, అంజలి, అజయ్ కుమార్ లను చదివిస్తానని, కుటుంబ



పోషణ కోసం తక్షణ సాయంగా రూ.1.5 లక్షలు అందజేశారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి వెంకట్ రెడ్డికి మమత, పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, మోత్కూరు పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మెంట నగేష్, గొలుసుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పులివర్తిని పరామర్శించిన ప్రముఖులు



**చంద్రగిరి, మే 20 (నిఘా న్యూస్):** తిరుపతి మహిళా యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్ పరిశీలించడానికి మే14వ తేదీ వెళ్లిన చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై వైసీపీ మూకలు హత్యయత్నానికి ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో గాయపడిన పులివర్తి నానిని పరామర్శించేందుకు సోమవారం మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ తుడా చైర్మన్, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్, బంగారుపాలెం మండల పార్టీ అధ్యక్షులు జయ ప్రకాష్ నాయుడు, తిరుపతి టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీ, పాకాల జెడ్పీటీసీ నంగా పద్మజా రెడ్డిలు ఆయన స్వగృహంకు చేరుకున్నారు. ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఓటమి భయంతోనే వైసీపీ దాడులకు తెగబడుతుందని వారు ఆరోపించారు. భారీ మెజార్టీ తో పులివర్తి నాని గెలవబోతున్నారని కుండబద్దలు కొట్టారు. 30 ఏళ్ల చరిత్ర ను చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ తిరగరాయ బోతుందని స్పష్టం చేశారు.

# మార్పు కోసమే అధిక శాతం ఓట్లు పోల్ అయ్యాయి



## కాపునాడు నాయకులు విజయ్ కుమార్

**తిరుపతి, మే 20 (నిఘా న్యూస్):** ఈ నెల 13 న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రం తో పాటు తిరుపతిలో అధిక శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు రాష్ట్రంలో ఓటర్లు మార్పు కోరుకున్నందుకే అధిక శాతం ఓట్లు పోల్ అయ్యాయని కాపునాడు నాయకులు విజయ్ గుట్ట నాగరాజు రాయల్. ఆల్వార్ మురళి హేమ కుమార్ హిమవంతు కళ్యాణ్ తదితరులు వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో సోమవారం వాళ్ళు మాట్లాడుతూ రాష్ట్రంలో ఓటర్లు మార్పు కోరుకున్నారని అందుకే ఉమ్మడి బిజెపి, టిడిపి జనసేనకి పట్టం గట్టనున్నారని పసిగట్టారు. జనసేనాని పవన్ కళ్యాణ్ సారథ్యంలో బలమైన కూటమిగా ఏర్పడ్డ. ఎన్డీఏ. జూన్ 4వ తేదీ కౌంటింగ్ రోజున తిరుపతిలో ఆరణి శ్రీనివాసులు విజయం సాధించనున్నారని ఆరణి గెలుపును పవన్ కళ్యాణ్ కు గిఫ్ట్ గా ఇస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాపు. బలిజ అనుబంధ కులస్తులతో పాటు కూటమికి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# అవినీతి అక్రమాల పుట్ట వెంకటేష్ యాదవ్

- తెలంగాణ రాష్ట్రంలోనే రిచేస్ట్ మున్సిపాలిటీ నార్సింగి
- మున్సిపల్ కు మచ్చ తెచ్చిన మాజీ వైస్ చైర్మన్
- కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి ఆరోపణలు



**రాజేంద్రనగర్, మే 20 (నిఘా న్యూస్):** నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ గా గెలిపించేందుకు వెంకటేష్ యాదవ్ కు సంపూర్ణ మద్దతు తెలిపానని కోకాపేట్ 5 వ వార్డు కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి అన్నారు. తనపై చేసిన తప్పుడు ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నానని శివారెడ్డి అన్నారు. ఈ మేరకు మీడియాతో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోనే రిచేస్ట్ మున్సిపాలిటీగా నార్సింగి మున్సిపల్ కు పేరుందని అలాంటి మున్సిపల్ కు వెంకటేష్ యాదవ్ వైస్ చైర్మన్ హోదాలో ఉండి మున్సిపల్ ప్రజలకు సేవలందించి భేష్ అని పించుకోవాలని హితవు పలికారు.కానీ తోటి కౌన్సిలర్ అని చూడకుండా తనపై తప్పుడు ఆరోపణలు చేయడం ఏంటని ప్రశ్నించారు. అవినీతి అక్రమాల పుట్ట వెంకటేష్ యాదవ్ అన్నారు.విల్లా గ్రీన్ లో 16 కాళీ ప్లాట్లకు ఇంటి నంబర్లను ఇప్పించి ఒక విల్లాను తీసుకున్న వెంకటేష్ యాదవ్ అని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ హాయంలో ప్రజలకు ఏలాంటి సంక్షేమ పథకాలు అందలేదని అందుకని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను పేదలకు అందించేందుకు నిస్వార్థంగా పనిచేస్తానని అన్నారు. బిల్డర్ల వద్దకు వెళ్లి అక్రమ వసూళ్లకు పాల్పడే వాడినే అయితే రెండు కోట్ల నిధులతో ప్రభుత్వ పాఠశాలను ఎందుకు కట్టిస్తానని శివారెడ్డి అన్నారు.బిల్డర్ లతోనే ప్రభుత్వ పాఠశాల నిర్మించడం జరిగిందన్నారు. 25 కోట్లు విలువచేసే 1600 గజాల స్థలం కబ్జా చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు.మీ బంధువు పేరిట రిజిస్ట్రేషన్ చేయించలేదా అది నిజం కాదా అని ప్రశ్నించారు.దానికి సంబంధించిన పత్రాలు తన దగ్గర ఉన్నాయని త్వరలోనే అన్నిటిని బయటపెడతానని శివారెడ్డి వెల్లడించారు. వైస్ చైర్మన్ హోదాలో వెంకటేష్ యాదవ్ మున్సిపాలిటీని అడ్డంగా దోచుకున్నారని విమర్శలు చేశారు.బట్ట కాల్చి మీద వేసేరకం వెంకటేష్ యాదవ్ తీరు ఉందన్నారు. చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక తరువాత వెంకటేష్ బాగోతం అన్ని ఒక్కొకటిగా బహిర్గతం చేస్తానని చెప్పారు.

# అసలు దోషులను పట్టుకోండి

- అమాయకులను విడుదల చేయండి
- నాని పై జరిగిన దాడిలో
- మా అబ్బాయిలను ఇరికించారు
- కుటుంబ సభ్యుల ఆవేదన




**తిరుపతి, మే 20 (నిఘా న్యూస్):** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలో ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ వద్ద టిడిపి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై జరిగిన దాడిలో తమ అబ్బాయిలు సుధాకర్ రెడ్డి. హరికృష్ణ లను తిరుమల టూటౌన్ పోలీస్ స్టేషన్ లో పోలీసులు అన్యాయంగా ఇరికించి ఎఫ్ఐఆర్ కట్టి కోర్టు ద్వారా కడప జైలుకు తరలించారని అభం శుభం తెలియని మా పిల్లలను ఇరికించిన పోలీసుల పై కేసు పెట్టి కోర్టుకు లాగుతామని తిరుమలకు చెందిన సుధాకర్ రెడ్డి సోదరి హరిత. హరికృష్ణ తల్లి తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.తిరుపతి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ తమ వారిని తప్పుడు కేసులో ఇరికించటం. ఎంతవరకు సబబని ప్రశ్నించారు.ఈవిషయంపై తాము పులివర్తి నాని, ఆయన భార్య సుధా రెడ్డిలను కలిసామన్నారు. వారు కూడా మీ అబ్బాయిలకు ఈ దాడిలో ఎటువంటి సంబంధం లేదని తెలుసుకుని అదిరికారులకు మీరు చెప్పుకోండని తాము తెలియజేస్తామని ధైర్యం చెప్పా రన్నారు.తిరుపతి ఎస్పీ ఆఫీస్ నందు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎదురుచూసినా ఎస్పీ ని కలవ లేక పోయామన్నారు. హరికృష్ణ టీటీడీ లడ్డు కౌంటర్ లో పనిచేస్తాడని సుధాకర్ రెడ్డి పాప వినాసంలో షాపు నడుపుకుంటున్నాడని తెలిపారు. తమ పిల్లల సెల్లు లు స్కూటర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.మా అబ్బాయిలను విచారించి వదిలేస్తామన్న పోలీసులు తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఎఫ్ఐఆర్ కట్టి కోర్టు ద్వారా కడప జైలుకు తరలించడంలో ఆంతర్యం ఏమిటని పోలీసులను ప్రశ్నించారు. అసలు దోషులను తప్పించడానికి తమ వారిని బలి చేశారన్నారు.మా ఇళ్లకు మగదిక్కు వీరేనన్నారు.మావారు తప్పు చేసి ఉంటే ఏ శిక్షకైనా సిద్ధమన్నారు. నాని కేసు పై తిరుపతికి వచ్చిన సిట్ అధికారులకు మా ప్రాబ్లంను చెప్పుకోవడానికి వెళితే ఇక్కడ మీరు ఉంటే మాకు ప్రాబ్లమ్ అని పోలీసులు తమను కలవనివ్వకుండా దూరం చేశారన్నారు. అసలు నానిపై జరిగిన దాడి రోజు తమిళనాడులో హరికృష్ణ ఉన్నాడని.సంబంధిత ఆధారాలు, వీడియో ఫుటేజ్ లు ఉన్నాయన్నారు. సుధాకర్ రెడ్డి పాప వినాశంలోని షాపులో వ్యాపారం చేసుకుంటున్నాడని సంబంధిత సాక్షాలు కూడా ఉన్నారని స్పష్టం చేశారు. చివరికి కడప జైలు కెళ్ళి మా అబ్బాయిలను విచారించామ న్నారు. నాని దాడి కేసులో తాము ఉన్నట్లు ఒప్పుకోవాలని రక్షక భటులు హింసించారని తమ పిల్లలు తమకు చెప్పారని మీడియాకు తెలియజేస్తూ కన్నీటి పర్యంత మయ్యారు. తమకు పోలీస్ అధికారులు. ఎలక్షన్ కమిషన్ న్యాయం చేయాలని వేడుకున్నారు.

# భద్రకాళి ఆలయంలో చక్ర తీర్ధోత్సవం

**ముగిసిన శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు**



**వరంగల్, మే 20 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో గత 11 రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహింపబడుతున్న శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు సోమవారం చక్ర తీర్థోత్సవం, చక్రస్నానం, ధ్వజ అవరోహణం ఘటాభిషేకం, పుష్పయాగంతో సుసంపన్న మయ్యాయి. అమ్మవారికి ఉదయం నాలుగు గంటలకు నిత్యానికం పూర్తి చేసిన తర్వాత స్నపన విధి విశేష పూజారికాములు నిర్వహించి అమ్మవారికి చూర్ణోత్సవం జరిపారు. సోమవారం సువాసినిమనులు ముత్తైదువలు అందరూ కలిసి జరిపిన చిరునోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అమ్మవారి అభిషేకానికి పసుపుకొమ్ములు, సుగంధ ద్రవ్యాలు అన్నీ ఒకేచోట చేర్చి తిరగలిలో వేసి ముత్తయిదువలు విసిరి అమ్మవారికి ఒక పాత్రలో సమర్పించారు. ఈ చూర్ణాన్ని చక్రతీర్థోత్సవం మరియు అమ్మవారికి నలుగు పిండిగా ఉపయోగించి స్నపనం జరుపుతారు. చక్రతీర్థోత్సవం చక్రస్నానం ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు నేతృత్వంలో ఆలయ పార్శ్వరంలోని భద్రకాళి తటాకంలో నిర్వహించిన చక్రస్నానం దర్శించడానికి రెండు కళ్ళు సరిపోనంత వైభవంగా నిర్వహించబడింది. దర్శించిన భక్తులు దివ్యానుభూతికి లోనై ఆనంద పరవశులయ్యారు. అనంతరం భేరీతాడనం జరిపి ధ్వజారోహణం చేశారు. బ్రహ్మోత్సవ నిర్వహణలో అధికారుల, అర్చకుల, భక్తుల లేదా తదితలే తదితరులు ఎవ్వరి వల్లనైనా జరిగిన పొరపాట్లు లేదా న్యూనతరిక్త దోషాల వల్ల సంక్రమించే పాపం తొలగిపోయి బ్రహ్మోత్సవ సంపూర్ణ సాంగత్వం కలిగి భక్తులందరికీ శుభాలు ప్రాప్తింప చేయడానికి శాస్త్రంలో చెప్పబడిన ప్రకారం అమ్మవారికి శత ఘటాభిషేకం జరిపి రాత్రి పుష్పయాగం నిర్వహించారు. పుష్ప యాగంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు. శాస్త్రంలో చెప్పబడిన మేరకు పుష్పయాగంలో అమ్మవారికి అర్చకులు పదిసార్లు జరిపిన దశార్చన ఆరాధన భక్తులకు అనిర్వచనీయమైన అనుభూతిని ప్రసాదించింది. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా వరంగల్ హనుమకొండ మరియు గ్రేటర్ వరంగల్ పద్మశాలి సంఘం వారి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖ వ్యాపారవేత్త గుండు ప్రభాకర్ నగర మేయర్, గుండు సుధారాణి, మాజీ జడ్పీ చైర్మన్ సాంబార్ సాంబారావు, జిల్లా అధ్యక్షులు ఆడేపు రవీందర్, ప్రధాన కార్యదర్శి గోరంట రాజు వద్నాల రవీందర్, ప్రెస్ క్లబ్ చైర్మన్ వేముల నాగరాజు శామంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు మాట్లాడుతూ భగవదారాధన భగవత్ సేవ సకలజనులు జరపాలని, ఈ ఆరాధనలు ప్రతిరోజు ఒక కులం వారు అమ్మవారి సేవా బాధ్యతలను స్వీకరించి అన్ని కులాల వారిని ఆహ్వానించి ఆదర్శప్రాయంగా అందరూ కలిసికట్టుగా భగవత్ సేవ జరిపి దేవాలయంలో భోజనం చేసి వెళ్లే విధానం సనాతన ధర్మంలోని భిన్నత్వంలో ఏకత్వం సౌభ్రాతృత్వాన్ని ప్రపంచానికి చాటిచెబుతోందని అన్నారు. ఆలయ ఈవో కె.శేషు భారతి మాట్లాడుతూ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన అధికార అనధికార ప్రముఖులు, దాతలు,భక్తులు, కుల సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు.

# పోతుగల్ లో నేరాల నివారణపై అవగాహన



**హాజరైన సిఐ సదన్ కుమార్**

**ముస్తాబాద్, మే 20 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ఎస్సై శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో యువతకు గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు అలాగే వివిధ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సిఐ సదన్ కుమార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వ్యక్తి హక్కుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ కుల సంఘాల పంచాయతీలు ఏ మేరకు ఉండాలనే విషయంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. చట్టపరమైన పరిధి దాటితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పంచాయతీ పేరుతో డబ్బులు వసూలు చేయరాదని పేర్కొన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు.ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని తాగి వాహనాలు నడపకుండా ఉండాలని,చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరాల నియంత్రణలో సీసి కెమెరాలు కీలకమని సూచిస్తూ ప్రజా సమస్యలపై అవగాహన కల్పించారు. మానసిక ఒత్తిడికి లోనయినప్పుడే ఇబ్బందులు వస్తాయని మన సమస్యను మనమే ప్రశాంతమైన ఆలోచనతో పరిష్కారం చేసుకోవచ్చున్నారు. యువత మద్యానికి, గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని తమ పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని కోరారు. వేసవి కాలం సెలవులు కావడం ఈతకు వెళ్లి ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని కావున తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసులు మా సమస్యలు పట్టించుకోరనే అపోహ వద్దని మేము మీ కొరకే పని చేస్తామని తెలిపారు. కొత్తగా ఎవరైనా అనుమానంగా కనబడితే మాకు తెలియజేయాలన్నారు. ఈర్ష్య ద్వేషం మానేసి అందరు మంచి ఆలోచన జీవించాలని సమ సమాజ నిర్మాణానికి బాటలు వేయాలని సి ఐ సదన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పోలీస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యగిరిలో.. నృసింహ జయంతి మహోత్సవం



**వలిగొండ, మే 20 (నిఘా న్యూస్):** భువనగిరి జిల్లా వలిగొండ మండలం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో శ్రీనృసింహస్వామి జయంతి సందర్భంగా బుధవారం ఉ.8.30ని.లకు శ్రీ స్వామి వారికి 108 కలశాలతో అభిషేకం, ఉ.10.00 గం.లకు శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవం, ఉ.11.00 గం.లకు శ్రీస్వామివారికి లక్షపుష్పార్చన. మ.12.00గం.లకు శ్రీస్వామివారి పల్లకీ ఊరేగింపు సేవ, తదుపరి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడునని, ఇట్టి కార్యక్రమాలలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.మోహన్ బాబు తెలిపారు.

## ఆ పూజ యూత్ సభ్యులు ఆర్థిక సహాయం.



**వలిగొండ, మే 20 (నిఘా న్యూస్):** నాగారం గ్రామంలో దేశపాక యాదగిరి అర్రూర్ పెట్రోల్ బంక్ దగ్గర ట్రాక్టర్ పల్టీ పడి ఇటీవల మరణించారు. వారి కుటుంబానికి ఆపూజ యూత్ సభ్యులు మానవతా దృక్పథంతో 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్యాల వెంకటేష్ గోళ్ళ వెంకటేష్ గొర్ల పురుషోత్తం ఇక్కుర్తి రాజేష్ జక్కల రాజు ఇక్కుర్తి శేఖర్ దేశపాక సైదులు పాల్గొన్నారు.

## గిరిధారీ కన్స్ట్రక్షన్ ఆగడాలను అడ్డుకోండి

**గ్రామ కంఠం స్థలంలో అక్రమ షెడ్ల నిర్మాణం**



**రాజేంద్రనగర్, మే 20 (నిఘా న్యూస్):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ లోని సుమారు 730 గ్రామ కంఠం స్థలం ఉందని అందులో గిరిధారీ కన్స్ట్రక్షన్ సంస్థ వారు అక్రమ షెడ్ల నిర్మాణం చేపడుతున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దుద్దు ఆకాష్ అన్నారు. ఈమేరకు బీజేఎంసి కమిషనర్ శరత్ చంద్ర ను మర్యాదపూర్వకంగా కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారని షెడ్డు వేయకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**వరంగల్, మే 20 (నిఘా న్యూస్):** వరంగల్ లో సోమవారం శ్రీ వివేకానంద ఆశ్రమ పాఠశాల బొల్లికుంటలో 20 ఏళ్ల కిందట చదువుకున్న చిన్ననాటి మిత్రులు ఐనవోలు మ్యాంగో రిసార్ట్ లో కలుసుకొని వారి వారి చిన్ననాటి జ్ఞాపకాలను తలచుకొంటూ ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నప్పుడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను మరిచి పోకుండా అందరినీ పిలుచుకొని వారితో మమేకమై చిన్ననాటి చిలిపి చేష్టలు గుర్తు చేసుకొని ఎనలేని అనుభూతిని పొందినారు. ఉపాధ్యాయులు కోల రాము, రేగూరి రఘుకుమారు రెడ్డి, సుధగాని సతీష్, కందుల రాజు రఘు బొజ్జ సురేందర్ పాల్గొన్నారు. మీరు ఈ స్థాయికి ఎదిగిన కూడా ఏ స్థాయిలో ఉన్న కూడా మీకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడం మీ భాద్యతగా భావించి వారి కళ్ళల్లో ఆనందం సంతోషం కలిగించే విధంగా ఎదగలని రాబోయే రోజులలో మీ పిలలకు విలువలతో కూడిన విద్య నేర్పండి అని కోల రాము తెలిపారు. స్నేహం అనేది ఎన్ని కోట్లు ఇచ్చిన కొనలేనిది మీరు ఎప్పుడు ఇలాగే ఉంటూ స్నేహం గొప్పతనాన్ని నిలబెట్టాలని రఘుకుమార్ రెడ్డి అన్నారు. మేము ఎన్ని విధాల మిమ్ములను తీర్చి దిద్దిన మీరు ఈరోజు ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదిగి సమాజం మెచ్చేలా తయారైనారు. అనంతరం గురువులను శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవాని సునీత ప్రశాంతి స్వాతి ప్రశాంత్ అనిల్ కుమార్ మనోజ్ రాజశేఖర్ విజయ్ సంతోష్ అశోక్ మనోహర్ రాజు రంజిత్ సందీప్ పాల్గొని పాటలు పాడి స్నేహితులతో ఆనందాన్ని పంచుకున్నారు.

## శివాలయంలో అన్న ప్రసాద వితరణ



**అల్వాల్, మే 20 (నిఘాన్యూస్):** అల్వాల్ పట్టణ పరిధిలోని చంద్ర మౌళీశ్వర ఆలయ ప్రాంగ ణంలోని శివాలయంలో సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఆలయంలో ప్రతి సోమవారం అన్న ప్రసాదవితరణ నిర్వహిస్తా మని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. భక్తులు ఎవరైనా విరా ళాలు అందజేయదలిస్తే ఆలయంలో తమను సంప్రదించాలని వారు కోరారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం



**మోత్కూరు, మే 20 (నిఘా న్యూస్):** ఈ నెల 27 తేదీన జరిగే నల్లగొండ వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడు ప్రశ్నించే గొంతుక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశాను సారం మోత్కూరు పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను ఆద్వర్యంలో సోమవారం ప్రతి గ్రాడ్యుయేట్ ను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్రి అనిల్ కుమార్, చేతరాసి వెంకన్న, నల్ల ప్రభాకర్, కంచర్ల క్రాంతి కుమార్, చోల్లేటి నరేష్, మొరిగాల వెంకన్న,పురుగుల మల్లయ్య, జంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కుంటను శుభ్రం చేయించండి

**గణేష్ ఉత్సవ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**




**రాజేంద్రనగర్, మే 20 (నిఘా న్యూస్):** రానున్న గణేష్ చవితి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హనుమాన్ నగర్ వద్ద ఉన్న పత్తి కుంటను శుభ్రం చేయించి మరమత్తులు చేపట్టాలని జోనల్ కమిషనర్ వెంకన్నను కలసి లిఖిత పూర్వకంగా కోరడం జరిగిందని వై.శ్రీధర్ అన్నారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే రాజేంద్రనగర్ సర్కిల్ నుండి కాకుండా చుట్టూ పక్కల ప్రాంతాల నుండి గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని నిమజ్జనం చేసేందుకు పత్తి కుంటకు భక్తులు పెద్ద ఎత్తున చేరుకుంటారని అన్నారు.అందుకని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే పత్తి కుంట పూడికను తీయించి అన్ని ఏర్పాట్లను చేపట్టాలని కోరడం జరిగిందన్నారు.

## అందుబాటులో జీలుగు విత్తనాలు



**కారేపల్లి, మే 20 (నిఘా న్యూస్):** సింగరేణి మండల పరిధిలోని రైతులకు 60 శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలైన జిలుగులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి కర్నాటి ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం సింగరేణి మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో రైతులకు జిలుగు విత్తనాలను సబ్సిడీపై అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సాగు భూమిలో జిలుగులను చల్లుకొని పంటల సాగు సమయంలో కలియ దన్నుకోవాలన్నారు. భారీగా పంట దిగుబడి వస్తుందని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేడు రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**ఏటూరు నాగారం, మే 20 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో నేడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు దివంగత నేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ, వర్ధంతి వేడుకల కార్యక్రమం నిర్వహించ బడుతుందని ఇట్టి కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళ సోదరీమణులు అందరూ సకాలంలో పార్టీ కార్యాలయానికి చేరుకొని ఆయన వర్ధంతిని విజయవంతం చేయాలని రఘు కోరారు.

# కాంగ్రెస్ పెయిడ్ గ్యాంగ్ అరాచకాలు

- అవిశ్వాసం నెగ్గలేక కాంగ్రెస్ అనైతిక రాజకీయాలు
- ఖర్చు పెట్టిన డబ్బుల కోసం అమర్ సింగ్ హైడ్రామా



**మేడిపల్లి, మే 20 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పెట్టిన అవిశ్వాసం నెగ్గలేక కాంగ్రెస్ నాయకుడు మల్లిపెద్ది సుదీర్ రెడ్డి అనైతిక రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మల్లిపెద్ది సుధీర్ రెడ్డి తన స్వార్థం కోసం అమర్ సింగ్ ను పావుగా వాడుకొని క్యాంపుల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టించాడని అన్నారు. పెట్టిన డబ్బులు బూడిదలో పోసిన పన్నీరు అవుతుందనే ఉద్దేశ్యంతోనే అమర్ సింగ్ హత్యా రాజకియాలకు పాల్పడుతున్నారన్నారు. అతనే తమ పార్టీ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై, మద్దతుగా ఉన్న కార్పోరేటర్లపై సుమారు 25 కార్లలో తీసుకువచ్చిన ప్రైవేటు గూండాలతో దాడులు చేయించి హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. ఈ క్రమంలోనే ఔటర్ రింగు రోడ్డు పై అమర్ సింగ్ తీసుకువచ్చిన ప్రైవేటు గూండాలు, కొందరు కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యాలపై పోలీసులు కేసు నమోదు చేసే అవకాశం ఉండటంతో హస్పిటల్ పేరుతో హైడ్రామా చేస్తున్నాడని ఎద్దేవ చేశారు. సుదీర్ రెడ్డి కనుసన్నల్లో జరుగుతున్న ఈ వ్యవహారంలో అమర్ సింగ్ బలి పశువు అవుతున్నాడని రఘువర్ధన్ జోస్యం చెప్పారు. మేయర్ వెంకట్ రెడ్డి మున్సిపల్ చట్టం నిబంధనలకు లోబడి తన బలంను నిరూపించుకునేందుకు తానే అవిశ్వాసం పెట్టారని, మేడ్చల్ జిల్లా కలెక్టర్ జూన్ 5వ తేదీ ఇవ్వడంతో గెలవడం కష్టమని కాంగ్రెస్ నాయకులు గోల చేస్తున్నారని రఘువర్ధన్ రెడ్డి మండి పడ్డారు. సుదీర్ రెడ్డి ప్రలోభాలకు లొంగక పోవడంతో మా నాయకుడు వెంకట్ రెడ్డితో పాటు అతనికి మద్దతుగా ఉన్న కార్పోరేటర్లపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. అమర్ సింగ్ అండ్ కాంగ్రెస్ పెయిడ్ గ్యాంగ్ ఔటర్ రింగు రోడ్డుపై చేసిన హంగామా అంతా సీసీ టీవీ కెమెరాలతో దొరుకుతుందో అని ముందే వెళ్లి ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో మేయర్, ఆయనకు మద్దతుగా ఉన్న కార్పొరేటర్లపై తననే కిడ్నప్ చేయాలని ప్రయత్నించారని పిర్యాదు చేయడం దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉందన్నారు. ఘట్ కేసర్ పోలీసులకు ఫిర్యాదు నిన్న రాత్రి 7.30 నిలకు బిఆర్ఎస్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ల పై దాడి, కిడ్నప్ ప్రయత్నం సంఘటనపై ఘట్కేసర్ పోలిస్ స్టేషన్ లో పీర్జాదిగూడా కార్పొరేషన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి సదరు అమర్ సింగ్ అతని అనుచరుల పైన పిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. దాడులు చేసి, బెదిరించి గద్దెనెక్కాలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కొందరి కాంగ్రెస్ పెద్దల చేతిలో పావుగా మారి అమర్ సింగ్ తన రాజకీయ భవిష్యత్తును ఆగం చేసుకుంటున్నాడన్నారు. ఈ సమావేశంలో డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్, ఆంజనేయులు, బాలరాజు, కిరణ్, యాసారం శ్రీనివాస్, జోగి రెడ్డి, యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి, నర్సింహ, శ్రీనివాస్, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో మల్లికార్జున స్వామి మహోత్సవం



**సంగారెడ్డి, మే 20 (నిఘా న్యూస్):** నిశ్చలమైన మనస్సుతో కుల దైవాన్ని ప్రార్థిస్తే కోరిన కోర్కెలు తీర్చే బీరప్ప మల్లన్న స్వామీ ఉందని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సోమవారం సదాశివపేటలో సిద్దాపూర్ కాలని లో మల్లన్న స్వామీ జాతరలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లికార్జున స్వామీ ఆరాధనలో మానసిక ప్రశాంతత ఉందని అన్నారు. యాదవ సోదరుల కుల దైవం బీరప్, స్వామీ కొనియాడారు.స్వామీ కళ్యాణ మహోత్సవము ఘనంగా జరుపటం సంతోషకరం అన్నారు. శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామీ కళ్యాణంలో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ప్రతి యేటా బీరప్ప, మల్లికార్జున స్వాముల జాతరను, సదాశివపేట పట్టణ యాదవులు అందరు కలసి జాతర మహోత్సవం సంతోషంగా జరుపుతారని తెలిపారు. బీరప్ప ఒగ్గు కథల ఆధ్యాత్మిక భావన అందరినీ ఆకట్టుకుందని అన్నారు. మల్లికార్జున స్వామీ ప్రజలందరిని సంతోషంగా ఉండాలని పాడి పంటలు సక్రమంగా పండాలని, ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా చూడాలని దేవుణ్ణి కోరుకున్నారు. ఈ జాతర మహోత్సవం ఏడు రోజుల పాటు తమ తమ కుటుంబసభ్యులను, కుల బంధువులందరితో కలసి అంగరంగా వైభవంగా నిర్వహించడం మంచి సంప్రదాయాన్ని పేర్కొన్నారు.బీరప్ప మల్లన్న స్వామీ జాతర పండుగ అందరిలో ఆత్మీయతను కలిగిస్తుందని తెలిపారు.ప్రతి ఏటా ఘనంగా మల్లన్న జాతర మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు గాను ఆలయకమిటీ, భక్త బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కొత్త గొల్ల సత్తయ్య యాదవ్ సోమ శేఖర్ కంబలపల్లి ఆంజనేయులు లాడె మల్లేశం, బొట్టు వెంకన్న, జనార్ధన్, లక్ష్మణ్, బాలు, శ్రీశైలం యాదవ్, సాయి యాదవ్, రాములన్న, మునిపల్లి రమేష్ తాలెల్మ రాము, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు చెవిరెడ్డి సారె సమర్పణ



**తిరుపతి, మే 20 (నిఘా న్యూస్):** తిరుపతిలో వెలసిన శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్, చంద్రగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు కుటుంబ సమేతంగా సోమవారం అమ్మవారికి సారె సమర్పించారు. చంద్రగిరి నియోజకవర్గం ప్రజలందరి తరపున తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమలతో సారె తీసుకురావడంతో ఆలయం వద్ద ఘన స్వాగతం పలికారు. గంగమ్మ ఆలయం వద్ద టీటీడీ ఛైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో చెవిరెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేయించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.గంగమ్మ దర్శనం తరువాత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన గంగమ్మ జాతర మహోత్సవంలో అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి అమ్మవారికి సారె సమర్పించే సంప్రదాయాన్ని తీసుకు రావడం అభినందనీయం అన్నారు. చంద్రగిరి నియోజక వర్గం నుంచి అమ్మవారి జాతరలో భాగస్వామ్యం వహించడం,అమ్మవారికి వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఆలయానికి ఉన్న శతాబ్దాల చరిత్ర,ప్రాశస్త్యం వెలికితీసి,గంగమ్మ ఆలయాన్ని రాష్ట్రంలో ఒక ప్రముఖ దేవాలయంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి చేసిన కృషి తిరుపతి ప్రజలు ఎన్నటికీ మరువలేరన్నారు. ఆలయ పునర్నిర్మాణం నుంచి జాతర నిర్వహణ వరకు ఆయన పడ్డ కష్టం వెలకట్టలేనిదన్నారు.ఇంత కాలం పరిమిత ప్రాంతంలో జరిగే గంగమ్మ జాతర వేడుక, ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిందన్నారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గం తరపున గంగమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం, అమ్మవారి దర్శించు కోవడం సంతోషంగా వుందన్నారు. తిరుపతి గంగమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలని, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి కుటుంబంతో పాటు తుమ్మలగుంట గ్రామస్తులు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## కాసుల వర్షం కురిపిస్తున్న 111 జీవో

- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి రాధిక
- అదుపులోకి తీసుకున్న ఎసిబి అధికారులు



**శంషాబాద్, మే 20 (నిఘా న్యూస్):** 111 జీవో మున్సిపల్ గ్రామ పంచాయితీ అధికారులకు కాసుల వర్షం కురిపిస్తుంది. శంషాబాద్ మున్సిపల్ అలాగే గ్రామాల్లో ఏదైనా నిర్మాణం చేపట్టాలంటే మున్సిపల్ అధికారులకు గ్రామ పంచాయితీ అధికారులకు లంచాలు ఇవ్వాల్సిందే.లేదంటే నిర్మాణాం మాత్రం చేపట్టేది లేదంటూ హూకూం జారీచేసి నిర్మాణదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దీంతో ఏదైనా చిన్న పాటి నిర్మాణం చేపట్టాలన్న ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు.శంషాబాద్ లో ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు లేకపోవడంతో ఇదే అదునుగా మలచుకుని అనుమతుల పేరుతో అందిన కాడికి దండుకుంటున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు.గతంలో శంషాబాద్ మండలం లోని నర్కూడ, నానాజీపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఏసీబీ అధికారులకు డబ్బులు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.తాజాగా ఓ వ్యక్తి వద్ద నుండి లంచం తీసుకుంటూ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధిక కారోబార్ బాలరాజు ఎసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.ఈ సంఘటన శంషాబాద్ మండలం నానాజీపూర్ గ్రామం పంచాయతీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నానాజీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో హైదారాబాద్ కు చెందిన బర్కత్ అలీకి 500 గజాల స్థలం ఉంది.ఆ స్థలంలో ప్రహరీ గోడ తోపాటు చిన్న రేకుల షెడ్డును నిర్మించుకోవడానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధికను సంప్రదించగా 65 వేల రూపాయలు లంచం కావాలని ఇస్తేనే పని చేసుకోవాలని చెప్పడంతో అతను అంత ఇచ్చుకోలేనని చెప్పగా రంగంలోకి దిగిన కారోబార్ బాలరాజు 50 వేలు ఇవ్వమని చెప్పాడు. దీంతో బర్కత్ అలీ పంచాయతీ కార్యదర్శి రాధికను కలిసి ఇంత డబ్బు నా దగ్గర లేదని చెప్పడంతో చివరగా 30 వేలు ఇచ్చి పని చేసుకోవాలని చెప్పారు. దీంతో చేసేదేమీ లేక బర్కత్ అలీ ఎసిబి అధికారులను సంప్రదించాడు. బుధవారం నానాజీపూర్ గ్రామ పంచాయతీ భవనంలో 30 వేలు నగదును ఇస్తుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పంచాయతీ కార్యదర్శి రాధికను కారోబార్ బాలరాజును పట్టుకున్నారు. అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## యాచకునికి ఘనమైన సన్మానం



**హైదరాబాద్, మే 20 (నిఘా న్యూస్):** పలమనేరు పట్టణ పరిదిలోని టి ఎస్ అగ్రహారం వద్ద నున్న ఎస్సి.ఎస్టి కాలనిలో నివాసం వున్న గొంగిడి.అంజప్ప భక్తి పారవష్యంతో తంబూర మీటుతు తన్మయత్వంతో భక్తి పాటలు పాడుకుంటు పల్లెలు పట్నంలో ఇళ్ళు ఇళ్ళు తిరుగుతూ భిక్షాటనచేసుకుంటు తనకు వచ్చిన డబ్బుతో పెద్దల సహాయ సహకారంతో తాముంటన్న కాలనిలో అభయ ఆంజనేయస్వామిగుడి నిర్మించి రోజు పూజలుచేస్తు అటు తరువాత భక్తిపాటలు పాడుకుంటు యాచన చేసుకుంటువారిచ్చిన తృణమో పణమో సమకూర్చుకొని ప్రతి (పౌర్ణమి)పుణ్ణమికి అన్న దాణం ప్రసాద వితరణ భజన కార్యమాలు పౌరాణిక నాటక పద్యాలు పాటలు లవకుషులే పాడి ఆలపించారన్న విధంగా శ్రీరాముని పాటలు పాడడం అదేవిదంగా ఆయన సహ ధర్మచారిణి గంగమ్మ భర్తకుచేదో వాదోడుగవుంటు గుడికి కావలసిన సేవలు పూజలు చేస్తున్న దంపతులు తమజీవితం జీవితాంతం ఆ సీతరామంజనేయస్మామి వారి సేవకే అంకితం చేసుకున్న వీరి నిస్వార్ధ భక్తి సేవలకుగాను గొంగిడి అంజప్ప గంగమ్మను వారు కట్టించిన గుడిలో పూజలు చేసి ఆ గుడి ముంగిట కాలనివాసుల నడుమ యోగ గురు నందగోపాల్ సేవాకార్యకర్త మధుమోహన్ రావ్ ధుశ్శాలవులనుకప్పి సన్మానించి చిరుకానుకలిచ్చి వారిని అభినందించారు. ఈసందర్భంగా జిల్లామహిళా మేధర సంఘ కార్యదర్షి మల్లిక గొంగిడి గంగమ్మకు చీర రవికను భహుమతిగా అందజేసారు. పూలే గోవిందస్వామి పంచ ఉత్తరీయం అందజేసారు. ప్రాచీన గాణకళా భక్తి సాంప్రాదాయ లలో భాగంగ ఈ కార్యక్రమాన్ని యోగ గురు నందగోపాల్ చేపట్టారని సేవాకార్యకర్త మధుమోహన్ రావ్ తెలిపారు.

## తీన్మార్ మల్లన్న ను గెలిపించాలి



**సిర్రోల్, మే 20 (నిఘా న్యూస్):** బడుగు బలహీన వర్గాల కోసం పది సంవత్సరాల నుండి బిఆర్ ఎస్ ప్రభుత్వంపై పోరాడిన నలగొండ ఖమ్మం వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ నాయకత్వంలో పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మడి కంటి నరసయ్య తెలిపారు. సోమవారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి పోస్టల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ విద్యావంతులు మేధావులను బ్యాలెట్ పేపర్ లోని రెండవ వరుసలో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని భారీ మెజార్టీతో గెలిపించాలని. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాలతో ప్రచారం నిర్వహించారు, గత కెసిఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ పది సంవత్సరాల నుండి అలుపెరగని పోరాటం చేసిన తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తారని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు.

## ఎన్నారై ఆస్తులకు రక్షణ

### న్యూ జెర్సీలో మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మే 20 (నిఘా న్యూస్):** అమెరికాలోని న్యూ జెర్సీ రాష్ట్రంలో జరిగిన ఒక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ రవాణా శాఖ ట్రాన్స్ పోర్ట్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రిని వడ్డేపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నారైలు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వడ్డేపల్లి రామకృష్ణ, రాష్ట్ర రైతు హక్కుల సంరక్షణ సమితి చైర్మన్ సామల ప్రదీప్, ఎన్నారై నేషనల్ కాంగ్రెస్ కమిటీ మాట ఫౌండర్ కూడా జిల్లా రామకృష్ణ, జగదీశ్ ఆర్లగడ్డ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్రంలోని ఎడిసన్ పట్టణంలో జరిగినటువంటి ఈ కార్యక్రమంలో ఒక చర్చా కార్యక్రమంలో సామల ప్రదీప్ మాట్లాడుతూ నేషనల్ కాంగ్రెస్ పార్టీ పొన్నం ప్రభాకర్ కు అభినందనలు తెలియ జెసి శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లా రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంచటానికి ఎన్నారైలు ఎంతో సహకారం చేశారని కొనియాడారు. ఈ సందర్భంగ రాష్ట్ర రైతు సంరక్షణ సమితి చైర్మన్ వడ్డేపల్లి రామకృష్ణ మాట్లాడుతూ బీసీ వర్గాలు చేనేత వర్గాలు గాని ఇతర కులస్తులు గాని లేదా ఇతర బీసీ వర్గాలు గాని వారి కులవృత్తులను సంపూర్ణంగా మర్చిపోయి, చాలామంది వివిధ వృత్తులలో స్థిరపడ్డారని, అటువంటివారిలో పద్మశాలీలు వారి వృత్తులైనటువంటి చేనేతను వదిలేసిన వారికి సంక్షేమ పథకాలను అందజేయాలని కోరారు. అదే రకంగా ఎంతో కష్టపడి శ్రమ కోర్చి ఎన్నారైలు స్థానికంగా జిల్లాలలో గ్రామాలలో పట్టణాలలో వివిధ స్థాయిలలో వారు ప్రాపర్టీస్ ని ఇళ్ల స్థలాన్ని వ్యవసాయ భూమిని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కానీ స్థానికుల ద్వారా వాటిని ఆక్రమణ కావడం, ఎన్ ఆర్.ఐ లకు మానసిక క్షోభను కలిగిస్తున్నారని, ఇలాంటి చర్యలు ఖండించాల్సినటువంటి అవసరం, ఎన్నారైలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ప్రభుత్వానికి ఉన్నదని అన్నారు.

## ఎమ్మెల్సీ గా ప్రేమేందర్ రెడ్డి ని గెలిపించండి

### బిజెపి నేతలు వాసుదేవరావు ఏలూరి నాగేశ్వరరావు



**మధిర, మే 20 (నిఘా న్యూస్):** ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు,బిజెపి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణంలో కోర్ట్, బ్యాంక్, ఎల్ఐసి,పోస్టల్, విద్య సంస్థలు తదితర సోట్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు వాసుదేవరావు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ,దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమిందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించడం ద్వారా శాసనమండలిలో నిరుద్యోగ సమస్యలపై పోరాడే అవకాశం లభిస్తుందని,నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ఆయనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా జిల్లా నాయకురాలు స్వర్ణకుమారి, బిజెపి దళిత మూర్చ రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, మండల పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, నరసింహారావు కోటేశ్వరరావు, దినకర్, శ్రీ హరి,మోహన్ రావు,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ఎంప్లాయిస్ అధ్యక్షులుగా చీర్ల కిరణ్



**తిరుపతి, మే 20 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడ లోని స్వాతంత్ర సమరయోధుల భవనం లో నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో వచ్చే రెండు సంవత్సరాలు కాల పరిమితిలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘ రాష్ట్ర నూతన సహ అధ్యక్షులుగా చీర్ల కిరణ్ (తిరుపతి జిల్లా) ని రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆయన తో పాటు నూతన అధ్యక్షులుగా పఠాన్ బాజీ (ప్రకాశం జిల్లా), ప్రధాన కార్యదర్శిగా కరిమి రాజేశ్వరరావు. (కర్నూలు జిల్లా), గౌరవ అధ్యక్షులుగా పాలేల రామాంజనేయులు. (అనంతపురం జిల్లా), గౌరవ సలహాదారులుగా బాలకృష్ణ. (విజయవాడ), అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఆర్ వి.జనార్దన్ రెడ్డి. (కడప జిల్లా), ఉపాధ్యక్షులుగా హరి యాదవ్ (నెల్లూరు జిల్లా) జి.ప్రభాకర్ (అనంతపురం జిల్లా), ఉమా మహేశ్వర్ రావు (అనకాపల్లి), టి. శ్రీనివాసరావు (ఏలూరు), కార్యదర్శులు గా కె. పిచ్చయ్య (పల్నాడు) రాగల శ్రీనివాస్ (మన్యం), గ్రీవెన్స్ రెడ్రెసల్స్ కమిటీ చైర్మన్ గా రాంభూపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.సిపియస్. రద్దు కొరకు భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను రాష్ట్ర సహా అధ్యక్షులు చీర్ల కిరణ్ ప్రకటించారు.సిపియస్. ఉద్యోగులకు గత ఐదు సం%శ్రీశ్రీ% ల నుండి బాకి ఉన్న డి.ఏ.ఆర్ ఆర్ సి.బకాయిలను జూన్ 15 లోపల చెల్లించాలని లేనిచో జూన్ 15 తర్వాత ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, జూలై 15 లోపల మరణించిన సిపియస్.ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ పెన్షన్ అందించి, కారుణ్య నియామకాలు ఇవ్వాలని ఆగస్టు10 లోపల సిపియస్./జిపియస్. ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని లేనిచో సెప్టెంబర్ 1న పెద్ద ఎత్తున విజయవాడలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని మినీ స్టేడియంలో అశోక్ నగర్ కు చెందిన రంజిత్ కుమార్ స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ప్రారంభించారు.

*-పెద్దపల్లి మే 29 (నిఘా న్యూస్):*

## మజ్లిస్ ఎమ్మెల్యేకు

# రేవంత్ రెడ్డి తోఫా

- మలక్ పేట్ వహీద్ నగర్ ఫుట్ పాత్ పై వెలసిన వరుస రేకుల షెడ్లు
- రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్న పాదచారులు
- కళ్ళు మూసుకున్న జిహెచ్ఎంసి, ట్రాఫిక్ పోలీసులు



**హైదరాబాద్, మే 20(నిఘా న్యూస్):** మలక్ పేట్ వహీద్ నగర్‌లో పాదచారులు నడిచేందుకు వాకింగ్ చేసేందుకు జిహెచ్ఎంసి నిర్మించిన ఫుట్ పాత్‌పై పదుల సంఖ్యలో రేకుల షెడ్లు అక్రమంగా వెలిసిన అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వహీద్ నగర్ మహారాజా హోటల్ నుంచి మూసారాంబాగ్ వరకు మూసీ నది పక్కన కోట్లాది రూపాయలతో జిహెచ్ఎంసి విశాలమైన ఫుట్ పాత్‌ను అభివృద్ధి చేసింది. పాదచారులు నడిచేందుకు వీలుగా,వాకింగ్ చేసేందుకుగాను జిహెచ్ ఎంసి ఫుట్ పాత్‌ను నిర్మించింది. స్థానిక ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఈ ఫుట్ పాత్‌ను కొందరు ఆక్రమించుకొని సామాగ్రిని పెట్టడం, కార్లను వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో పాదచారులు ఫుట్ పాత్ పై రాక పోకలు సాగించలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ప్రాంతంలో ఫుట్ పాత్ పై అక్రమ పార్కింగ్ పెరిగి పోయిన స్థానిక మలక్ పేట్ ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.తాజాగా కొద్ది రోజులుగా వహీద్ నగర్ వద్ద మహారాజా హోటల్ ఎదురుగా ఫుట్ పాత్ పై అక్రమంగా రేకుల షెడ్లు వెలిశాయని ప్రజలు తెలిపారు. ఇక్కడి ఫుట్ పాత్ ను పూర్తిగా ఆక్రమించుకుని పదుల సంఖ్యలో రేకులతో షెడ్లను ఏర్పాటు చేశారని వారు పేర్కొన్నారు. దీంతో ఫుట్ పాత్‌పై రాకపోకలు సాగించేందుకు వీలు లేక పోతుందని వారు ఆరోపించారు. ఈ విషయమై జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు పట్టించుకోవడంలేదని వారు తెలిపారు. స్థానిక మజ్లిస్ ఎమ్మెల్యే ప్రోత్సాహంతో ఆయన అనుచరులు వ్యాపారాలు చేసుకోవడం కోసం ఇక్కడి ఫుట్ పాత్ పై రేకుల షెడ్లు నిర్మించినట్లు తెలిసిందని ప్రజలు గుర్తు చేశారు. ఈ క్రమంలోనే మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వం తోఫా కింద ఫుట్ పాత్ పై రేకుల షెడ్లు నిర్మించి ఇచ్చి ఉంటుందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

# కాంగ్రెస్ కోవర్ట్ తాతా మధు



- తాతా మధు తీరుతోనే వైరాలో ఓటమి
- పార్టీ వ్యతిరేకులను సస్పెండ్ చేయాలి
- మాజీ దిశకమిటీ సభ్యులు లాకావత్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ గుగులోత్ సక్రు

**కారేపల్లి, మే 20 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ కోవర్ట్‌గా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు పని చేస్తున్నాడని మాజీ దిశకమిటీ సభ్యులు లాకావత్ లక్ష్మణ్ మాజీ సర్పంచ్ గుగులోత్ సక్రులు ఆరోపించారు. సోమవారం కారేపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆసెంబ్లీ ఎన్నికలలో తాను కోరుకున్న వ్యక్తి వైరా అభ్యర్థి కాలేదనే అక్కసుతో బానోత్ మదన్‌లాల్ ఓటమికి తీవ్ర కృషి చేశారన్నారు. మదన్‌లాల్‌కు ఓటు వేయవద్దని మధు తన ముఠా నాయకులతో గ్రామ శాఖ అధ్యక్షులకు ఫోన్ చేయించారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ పంపిన పైకాన్ని కారేపల్లి మండలానికి రాకుండా తాతా మధు అడ్డుకున్నారన్నారు. బూత్ కమిటీ ఖర్చుల పైకాన్ని ఎంపీపీ శంకుతల, మాజీ సర్పంచ్‌లు కిషోర్, బానోత్ కుమార్ లు కామేపల్లిలో దాచి కార్యకర్తలకు అగ్రహానికి గురైన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌ను వీడిన మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ వెంటే ఉంటామని రహస్య మీటింగ్‌లు పెట్టుకున్నారని మండల ప్రజలు వీరి నాటకాన్ని గమనిస్తున్నారన్నారు. పార్టీకి విధేయుడిగా ఉన్న బానోత్ మదన్‌లాల్ పైనే అసత్య ప్రచారాలు చేయిస్తూ కార్యకర్తలను గందరగోళంకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు, కేసీఆర్ ఆలోచన విధానాన్ని ఏనాడు వివరించలేదన్నారు. వైరా నియోజవర్గంలో కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ జెండాను మోస్తూ కార్యక్రమాలను విజయవంతం చేసిన చరిత్ర బానోత్ మదన్‌లాల్ దన్నారు. జిల్లాలో బిఆర్ఎస్ మనుగడకు ప్రమాదకరంగా మారిన జిల్లా అధ్యక్షులుగా తాతా మధును తొలగించటంతో పాటు పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పార్టీ పెద్దలను కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు మూతి కోటేశ్వరరావు, గుగులోత్ జుంకీలాల్, భూక్యా కోటేశ్వరరావు, దారావత్ వికాస్, భూక్యా మధు, గంగరబోయిన మురళి తదితరులు ఉన్నారు.

## ఏపికె పేరిట సైబర్ నేరగాళ్ల మోసం

- నాలుగు రోజుల్లో రూ.3.25 లక్షలు మాయం
- లబో దిబో మంటున్న బాధితులు
- సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు



**గంభీరావుపేట, మే 20 (నిఘా న్యూస్):** సైబర్ మోసగాళ్లు రూట్ మార్చారు.మీరు అప్రమతమై స్క్రీన్ షేరింగ్ యాప్స్, ఎనీ డెస్క్, క్విక్ సపోర్ట్, టీం వ్యూయర్ యాప్స్‌ను గుర్తు తెలియని వ్యక్తులు (సైబర్ క్రిమినల్స్) చెప్పినప్పుడు డౌన్లోడ్ చేసుకోక పోవడంతో మోసగాళ్ల ఆటలు సాగడం లేదు. మీ జాగ్రత్తతో వారి మోసాలకు చెక్ పడడంతో సైబర్ మాయగాళ్లు జీర్ణించుకోవడం లేదు. ఇప్పుడు మిమ్మల్ని బోల్తా కొట్టించి ఏపీకె ఫైల్‌తో దోచుకునేందుకు దాడి చేస్తున్నారు. ఇలా ఏపీకే ఫైల్‌ను పంపి మీ ఫోన్‌ను వారి గుప్పిట్లోకి తీసుకుంటున్నారు.ఆ తరువాత మీ ఫోన్‌కు వచ్చే ప్రతి మెసేజ్, బ్యాంకు లావాదేవీలను వారు చదివి మీ ఖాతాను కొల్లగొడుతున్నారు. ఇలా తాజాగా ఈ ఏపీకె ఫైల్‌ను పంపి గంభీరావుపేట మండలానికి చెందిన నలుగురు వ్యక్తులు మోసపోయారు. నాలుగు రోజుల వ్యవధిలో రూ.3 లక్షల 25వేల 400 సైబర్ నేరగాళ్లు కొట్టేశారు. మండలకేంద్రానికి చెందిన కోటయ్య రాజేందర్ రెడ్డి రూ.45వేల 500లు దండునరేష్ రూ.44వేల 900లు లింగారెడ్డి రాజశేఖర్ రెడ్డి రూ.50వేలు, కోటయ్య, లత లక్ష 85వేలు పోగొట్టుకున్నారు. బాధితులు అందరూ యూనియన్ బ్యాంక్ ఖాతాదారులు కావడం విశేషం. ఈ ఏపీకె ఫైల్‌ను టచ్ చేయెద్దని పోలీసులు హెచ్చరించారు. బాధితులు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



## వైసిపి కార్యకర్త మల్లేష్ హత్య

### అంతిమ యాత్రకు వెళ్లకుండా వైసిపి అభ్యర్థి తిలక్ గృహ నిర్బంధం

**శ్రీకాకుళం/ కోటబొమ్మాలి మే 20 (నిఘా న్యూస్):** కోటబొమ్మాలి మండలం నిమ్మాడ పంచాయతీ చిన్న వెంకటాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త తోట మల్లేష్ పై తెలుగుదేశం నాయకులు దాడి చేసి హత్య చేయడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు బయలుదేరిన శ్రీకాకుళం వైఎస్సార్ సీపీ పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్ ని పోలీసులు సోమవారం ఉదయం కనితివూరులో గృహ నిర్భంధం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కింజరాపు అచ్చన్నాయుడు హరిప్రసాద్,రామ్మోహన్ నాయుడు ప్రోత్సాహంతో మల్లేసుపై తెలుగుదేశం నాయకులు దాడులకు పాల్పడి అతి దారుణంగా హత్య చేశారని మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొనేందుకు బయలుదేరిన తిలక్‌ను అరెస్టు చేయడం దారుణమని పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు అన్నారు. తక్షణమే నిందితులను శిక్షించి మల్లేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

### జానపద ఆటలు ఆడదాం...

# సెల్ ఫోన్ కి దూరం అవుదాం

**ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల విన్నూతన కార్యక్రమం**





**సంతబొమ్మాళి, మే 20 (నిఘా న్యూస్):** వేసవి వినోదములో భాగంగా ప్రభుత్వము "వ్యూయ్ లవ్ రీడింగ్" లెర్న్ విత్ ఫన్ వంటి అనేక కార్యక్రమాలు రూపొందించారు.అందులో భాగంగానే సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల వారు అంతరించి పోతున్న జానపద సాంప్రదాయ ఆటలను నేటి తరం బాలబాలికలకు అందించవలసిన బాధ్యత మనందరిపై ఉందని దానిని తరువాత తరమైన మన పిల్లలకు పరిచయం చేసి వారికి ఈ ఆటలలో శిక్షణ ఇచ్చుటకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చైతన్య ఒక కార్యక్రమాన్ని రూపొందించారు.ఈ కార్యక్రమంలో ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు యోగాతో ప్రారంభించి తరువాత కర్ర-బిళ్ళ, గోళీలాట, జోరోబాలు, 5 పెంకులాట, బచ్చాఆట, అష్టాచమ్మ పులి-మేక, దాడి ఆట, గుంటాట, మండాట, గుడుగుడు గుంచము,పిచ్చుక గూళ్ళు ఇటువంటి సాంప్రదాయ జానపద ఆటలను పిల్లలకు నేర్పిస్తూ వాళ్లలో ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్న కార్యక్రమాన్ని గత పదిరోజుల నుంచి మరల పాఠశాల ప్రారంభం వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగగించటకు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులైన తిరుపతిరావు భాస్కరరావు,ఆది కేశవరెడ్డి మిగతా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కూడా పాల్గొని వారి వంతు సహకారాన్ని అందిస్తూ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు ప్రస్తుత త్వరలో ఎక్కువగా సెల్ఫోన్ ఆన్ లైన్ గేమ్స్ కి పరిమితమై వ్యాయామం పట్ల అశ్రద్ధ వహిస్తున్నారు. ఈవీడియో గేమ్, ఆన్లైన్ ఆటలను పిల్లలనుండి దూరం చేయటకుగాను ఇటువంటి కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని, దీనికి తల్లిదండ్రుల నుండి పిల్లలనుండి మంచి స్పందన,సహకారం వస్తుందని ప్రతీ రోజూ 40నుండి 50మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు అన్ని పాఠశాలలు చేపట్టి పిల్లలను ఆరోగ్యవంతులుగా చేయుటకు ముందుకు వస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, నాగేశ్వరరావు, లక్ష్మి, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, మార్కండేయులు, కిష్ణవేణీ, రోజ పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇళ్లు రేషన్ కార్డులు

- సంక్షేమ పథకాల అమలులో రాజీ పడం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి



**నేలకొండపల్లి, మే 20(నిఘా న్యూస్):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ పక్కా ఇళ్లను మంజూరు చేస్తామని, తెల్ల రేషన్ కార్డులు అందజేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల చెంతకే మీ శీనన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం నేలకొండపల్లి మండలంలోని గువ్వల గూడెం, ముజ్జు గూడెం, అనాసాగరం, సదాశివపురం, పాత కొత్తూరు, నాచేపల్లి గ్రామాల్లో ప్రజలతో సమావేశమై స్థానిక సమస్యలు తెలుసుకున్నారు.మహిళలు, రైతులు, గ్రామ ప్రజా ప్రతినిధులతో మాట్లాడి ప్రధానంగా చేపట్టాల్సిన పనుల వివరాలు తెలుసుకున్నారు. ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని, పట్టాలు అందజేస్తామని తెలిపారు.రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో పేదలంతా పక్కా ఇళ్లలో ఉండాలనేదే తన లక్ష్యమని తెలిపారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఎన్నికల కోడ్ ముగిశాక అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు.

## ఉచిత సున్తీ వైద్య శిబిరం




**విశాఖపట్నం, మే 20 (నిఘా న్యూస్):** పేద ముస్లిం పిల్లలకు ఉచితంగా సున్తీ వైద్య శిబిరం సీరత్ కమిటీ నిర్వహించడం అభినందనీయమని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు. దొండపర్తిలోని సింకా గ్రాండ్ హోటల్ లో సీరత్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత సున్తీ వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా సీరత్ కమిటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ లతీఫ్ గౌరవ అధ్యక్షులు హైదర్ ఆలీ సింకా మాట్లాడారు.

### స్విమ్మింగ్ పూల్... మరమ్మతుల పేరుతో..

# కోట్లు స్వాహా

- జిహెచ్ఎంసి ఖజానాకు భారీగా గండి
- గేమ్ ఇన్ స్పెక్టర్లు, ఇంజనీర్ల చేతివాటం
- ప్రతి ఏడాది ఇదే తంతు : అధికారులకు భారీగా ముడుపులు..?






**హైదరాబాద్, మే 19(నిఘా న్యూస్):** వేసవి కాలం సందర్భంగా స్విమ్మింగ్ ఫూల్ లా మరమ్మతుల పేరుతో కొంతమంది జిహెచ్ఎంసి అధికారులు ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో మహా నగరంలో 13స్విమ్మింగ్ ఫూల్స్ కొనసాగుతున్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో ఆరు జోన్లు ఉండగా, జోన్ లా వారీగా గేమ్ ఇన్స్పెక్టర్లు ఈ స్విమ్మింగ్ ఫూల్స్ నిర్వహణను పర్యవేక్షిస్తుంటారు.ప్రతి ఏడాది డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి మూడు నెలలపాటు జిహెచ్ ఎంసి స్విమ్మింగ్ ఫూల్స్‌ను మూసీ వేస్తుంది. ప్రతి ఏడాది వేసవి కాలం ప్రారంభంలో మార్చ్ మొదటి వారంలో తిరిగి స్విమ్మింగ్ ఫూల్స్ ను ప్రారంభిస్తుంది.మూడు నెలలపాటు స్విమ్మింగ్ ఫూల్స్ మూసివేసి ఉన్న సమయంలోనే జిహెచ్ ఎంసి టెండర్లను పిలిచి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు మరమ్మతు పనులను అప్పగిస్తుంది. దీనికిగాను మూడు కోట్లకు పైగా నిధులను జిహెచ్ఎంసి విడుదల చేస్తుంది.ఈ నిధులతో మూడు కోట్లతో 13 స్విమ్మింగ్ ఫూల్స్ లో మరమ్మతు పనులను కాంట్రాక్టర్లు చేపడుతారు.ప్రధానంగా స్విమ్మింగ్ ఫూల్స్ లోపల బయట, బాత్రూమ్స్ లో ధ్వంసమైన (పగిలిపోయిన) టైల్స్‌కి, టాబ్ లకు మరమ్మతులు చేసి కొత్తవి ఏర్పాటు చేసి నీరు బయటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అదేవిధంగా నీటిని తోడే బోర్‌లు, స్విమ్మింగ్ ఫూల్స్ లోని నీటిని శుద్ధి చేసే మిషన్లు పాడైపోతే వాటికి రిపేర్ చేయాల్సి ఉంటుంది. ఈ పనులను సకాలంలో పూర్తి చేసి స్విమ్మింగ్ ఫూల్స్ కు ఈత కొట్టేందుకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలక్కుండా చూడాల్సింది ఉంటుంది. ఇదే అదనుగా స్విమ్మింగ్ ఫూల్ నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించే కొంతమంది జిహెచ్ఎంసి గేమ్ ఇన్ స్పెక్టర్లు, ఇంజినీర్లు, తమకుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను బినామీ గుత్తేదారులకు పెట్టుకొని స్విమ్మింగ్ ఫూల్స్‌కు నామమాత్రంగా మరమ్మతులు చేస్తూ ప్రతి ఏడాది దాదాపు మూడు కోట్ల రూపాయలు దండుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సదరు గేమ్ ఇన్ స్పెక్టర్లు, ఇంజనీర్లు కొన్నేళ్లుగా జిహెచ్ఎంసిలో పాతుకుపోయి ఈ అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఈ ఏడాది కూడా టెండర్ల ప్రక్రియ ఆలస్యంగా జరిగిందని, గుత్తేదారులు రాలేదని సాకు చూపి అధికారులు నెల ఆలస్యంగా స్విమ్మింగ్ ఫూల్స్ ను ప్రారంభించి మరమ్మతుల పేరుతో బిల్లులు దండుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో గుత్తేదారులు హడావిడిగా నామమాత్రపు మరమ్మతులు చేసి స్విమ్మింగ్ ఫూల్స్ ను ప్రారంభించడంతో ఈ ఏడాది కూడా అక్కడికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడ్డారు. ప్రధానంగా అంబర్ పేట్ , విజయ్ నగర్ కాలనీలోని స్విమ్మింగ్ ఫూల్స్ లలో పలుచోట్ల టైల్స్ పగిలిపోయి కాళ్లకు దెబ్బలు తగలడం, లైట్లు వెలగకపోవడం, నీటి శుద్ధి కరువవడం తదితర సమస్యలు తలెత్తాయి.

## గంగమ్మ తల్లికి సారె సమర్పించిన భూమన



**తిరుపతి, మే 20(నిఘా న్యూస్):** టీటీడీ చైర్మన్,తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి సోమవారం సాయంత్రం తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో కలిసి గంగమ్మ తల్లికి సారె సమర్పించారు. గంగమ్మ జాతర సందర్భంగా స్థానిక అనంతవీధిలోని గంగమ్మ తల్లికి పూజా కార్యక్రమాలు నిర్వహించి పూజా వస్తువులతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతవీధి, గాంధీ రోడ్డు, బండ్ల వీధి ప్రాంతాల మీదుగా శోభాయాత్ర గంగమ్మ తల్లి ఆలయం వద్ద కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో మేయర్ శిరీష పాల్గొన్నారు.

## మల్లేష్ మృతిలో రాజకీయ ప్రమేయం లేదు

### మల్లేశు మృతిపై టెక్కలి డిఎస్పీ వివరణ



**కోటబొమ్మాళి, మే 20 (నిఘా న్యూస్):** మండలం చిన్న వెంకటాపురం గ్రామంలో ఆదివారం మరణించిన మల్లేశ్వరరావు మృతిపై టెక్కలి డిఎస్పీ బాల చంద్రారెడ్డి వివరణ ఇచ్చారు.గ్రామంలో జరిగిన అమ్మవారి మొక్కులు చెల్లింపులో జరిగిన తోపులాటలో మల్లేశ్వరరావు క్రింద పడిపోగా హాస్పటల్ కి చికిత్స నిమిత్తం తరలించడం జరిగిందని అన్నారు. మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం తరలించడం జరిగిందని అన్నారు. అతడు చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. ఇందులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదని వివరణ ఇచ్చారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com